జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 15 సంచిక 74 విశాఖపట్నం సోమవారం 21 నవంబరు 2022 8 పేజీలు వెల : 5.00


## ఏపీ గురుకులాల్లో ఖాళీగా ఉన్న ..

# 1,010 పోస్టులను భర్తీ చేయండి: జగన్



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న 1,010 ఖాళీల భర్తీకి వెంటనే చర్యలు చేపట్టవల్సిందిగా ముఖ్యమంత్రి జగన్ అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న 759 సంక్షేమాధికారి పోస్టులు, 80 కేర్‌టేకర్ పోస్టులు, గిరిజన గురుకులాల్లో 171 మంది వసతిగృహ అధికారులను నియమించాలన్నారు. పోస్టు మెట్రిక్ వసతి గృహాల్లో నాలుగో తరగతి ఉద్యోగుల నియామకంపైనా దృష్టి పెట్టాలన్నారు. నవంబర్ 18న గురుకులాలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు పనులపై జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం జగన్ ఈ మేరకు తెలిపారు. ఇంకా ఏమన్నారంటే.. 'గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో మూడుదశల్లో నాడు-నేడు కార్యక్రమం నిర్వహించాలి. తొలి విడత పనులు వచ్చే జనవరి నుంచి ప్రారంభించి, ఏడాదిలోగా పూర్తి చేయాలి. గురుకుల పాఠశాలలు, వసతి గృహాలన్నీ కలిపి 3,013 చోట్ల పనులు చేపట్టాల్సి ఉంటుంది. మొదటిదశలో 1,366 చోట్ల చేపట్టాలి. కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని వసతి గృహాలను మొదటి విడతలోనే బాగు చేయించాలి. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వంటగదులను ఆధునీకరించాలి. వాటికి అవసరమైన 10 రకాల వస్తువులను కొనాలి. నాడు-నేడు ద్వారా గణనీయమైన మార్పు కనిపించాలి. చదువులు 'కొన'లేని వారు తమ పిల్లల్ని హాస్టళ్లకు పంపిస్తారు. వారు బాగా చదువుకోడానికి, ఎదగడానికి గురుకులాలు వేదిక కావాలి. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు పనులు, అనంతర నిర్వహణపై కార్యాచరణ ఉండాలి. అక్కడ మరుగుదొడ్ల నిర్వహణ, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలి. సమస్యలుంటే ఫిర్యాదుల కోసం కేంద్రాల్లో ప్రత్యేక నంబరు పెట్టాలని' సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు పూర్తి చేయడానికి మొత్తంగా రూ.3,364 కోట్ల వరకు అవుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.



## నరసాపురంలో నేడు జగన్ పర్యటన..

అమరావతి : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేడు సోమవారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో పర్యటించనున్నారు. నరసాపురంలో పలు అభివద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి ఉదయం 10.50 గంటలకు సీఎం జగన్ నరసాపురం చేరుకోనున్నారు. ఉదయం గం. 11:15ని.ల నుంచి గం. 12.50ని.లవరకు వివిధ అభివద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొనున్నారు. అనంతరం మధ్యాహ్నం గం. 1.15ని.లకు బయలుదేరి 2.00 గంటలకు తాడేపల్లి చేరుకోనున్నారు.

# ఒంటరి పోరు దిశగా టీడీపీ అడుగులు..!

## తెలుగు తమ్ముళ్లలో అంతర్మథనం



అమరావతి, : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరి పోరుకు తెదేపా అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకూ ఆ పార్టీ అధిష్టానం పొత్తులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నా, ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యంకావన్న భావనకు వచ్చింది. ఈనేపథ్యంలో పార్టీ కేడర్‌ను సింగిల్ ఫైట్ దిశగా నడిపించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. పొత్తులకు ఇంకా సమయం ఉందని, కలసివచ్చే వారితో ముందుకు వెళ్లాలన్న యోచన ఉన్నప్పటకీ, ఇంకా అవతల పక్షాల నుండి సరైన స్పందన లేదని, ఈ నేపథ్యంలో పోరుకు సిద్ధం కావాలని పార్టీ నేతలు, క్యాడర్‌కు స్పష్టంచేస్తున్నారు. అయితే, పార్టీ ముఖ్య నేతలతోపాటు కేడర్ కూడా పొత్తులుంటేనే అధికార పార్టీని ధీటుగా ఎదుర్కోగలమన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో జనసేన కలిసి వస్తే విజయం తథ్యమన్న ధీమాను వ్యక్తపరుస్తున్నారు. అయితే, అధిష్టానం మాత్రం దీనిపై ఆచితూచి అడుగులు వేస్తోంది. పొత్తులున్నా, లేకున్నా పోరుకు ఎట్టి పరిస్థితుల్లో సిద్ధం కావాలని, ఆనాటి పరిస్తితులకు అనుగుణంగాన నిర్ణయాల ఉంటాయని నేతలకు స్పష్టంచేస్తూవస్తోంది. గత ఎన్నికల్లో పొత్తులు లేకపోవడంవల్ల జరిగిన నష్టాన్ని కేడర్ అధిష్టానం దృష్టికి తీసుకొస్తూ కొంత ఒత్తిడిని పెంచుతోంది. మరోవైపు కొందరు నేతల వాదన మాత్రం భిన్నంగా ఉంది. పార్టీ సింగిల్‌గానే పోటీచేస్తే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారు. అయితే, మెజార్టీ నేతలు మాత్రం పొత్తులు లేనిపక్షంలో నష్టంతప్పదని ఖరాఖండీగా చెబుతున్నారు.

**కేడర్‌లో నిరాశ**

ఇదిలావుంటే ఇప్పటివరకూ జనసేనతో పొత్తు ఖాయమన్న ధీమాలో ఉన్న తమ్ముళ్లు ఇప్పుడు కొంత నిరాశలో ఉన్నారు. తాజాగా ప్రధానితో పవన్ కల్యాణ్ భేటీ అనంతరం ఒక్కసారిగా రాజకీయ పరిణామాల్లో మార్పులు చోటుచేసుకోవడం, మరోవైపు జనసేన నేతలనుండి ఎటువంటి స్పందన లేకపోవడం గందరగోళానికి గురిచేస్తోంది. ఇటీవల పవన్ కల్యాణ్‌ను చంద్రబాబు స్వయంగా కలిసి మద్దతు తెలిపిన సమయంలో కేడర్ అంతా ఎంతో ఉత్సాహంలో మునిగిపోయారు. ఆతరువాత పరిణామాలు ప్రస్తుతం వారికి మింగుడు పడటం లేదు. కేడర్‌తోపాటు నేతలు కూడా జనసేన భవిష్యత్ నిర్ణయం ఏవిధంగా ఉంటుందో పొత్తులకు కలసి వస్తారా లేదా అని కొంత ఆందోళన చెందుతున్న పరిస్తితి స్పష్టంగా కనిపిస్తోంది.

# 26న పీఎస్ఎల్వీ సీ-54 ప్రయోగానికి ఇస్రో సిద్ధం



నెల్లూరు: ఈనెల 26న పీఎస్ఎల్వీ సీ-54 ప్రయోగం చేపట్టేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సిద్ధమైంది. ఏపీలోని నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని స్పేస్‌సెంటర్ రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది. ఓషన్‌శాట్-3 సహా ఎనిమిది నానో ఉపగ్రహాలను సీ-54 రాకెట్ కక్షలో ప్రవేశపెట్టనున్నది. శనివారం ఉదయం 11.56 గంటలకు ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి. ఓషన్‌శాట్-3తో పాటు భూటాన్ శాట్, ఆనంద్, ధ్రువ స్పేస్ నుంచి రెండు థైబోల్ట్ శాటిలైట్లను, నాలుగు ఆస్ట్రోకాస్ట్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపనున్నది. ఓషన్‌శాట్ భూ పరిశీలన ఉపగ్రహం కాగా.. ఇప్పటికే ఓషన్‌శాట్ సిరీస్‌లో ఓషన్‌శాట్-1, ఓషన్‌శాట్-2 ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రస్తుతం ఈ సిరీస్‌లో మూడో ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు.

# మంచు దుప్పటి కప్పుకున్న అరకు లోయ..

## పోటెత్తిన పర్యాటకులు.. సెల్ఫీలతో సందడి



అరకు: ఓ వైపు కార్తీక మాసం మరోవైపు వరస సెలవు రోజులు కావడంతో మాడగడ మేఘసంద్రంకు పర్యాటకులు భారీ ఎత్తున తరలివచ్చారు. అరకులోయ ను సందర్శించే పర్యాటకుల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శ్రీతకాలం అందాలు కనుల విందు చేస్తున్నాయి. ఓ వైపు ఉష్ణోగ్రతలు మినుములూరు 10.. పాడేరు 12 డిగ్రీలుగా నమోదయ్యాయి.ఏజెన్సీలోని అనేక ప్రాంతాలు మంచు దుప్పటి కప్పుకున్నాయి. వంజంగి మేఘాల కొండకు తెల్లవారి జాము నుండి పర్యాటకులు క్యూ కట్టారు. అంతేకాదు అరకులోయ కు పర్యాటకులు పోటెత్తారు. మాడగడ మేఘుల వ్యూ పాయింట్ జనసంద్రంగా మారింది . వీకెండ్ కావడంతో భారీగా రద్దీ పెరిగింది.ఓ వైపు కార్తీక మాసం మరోవైపు వరస సెలవు రోజులు కావడంతో మాడగడ మేఘసంద్రంకు పర్యాటకులు భారీ ఎత్తున తరలివచ్చారు. అరకులోయ ను సందర్శించే పర్యాటకుల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయింది. మాడగడ వ్యూ పాయింట్ వద్ద కు తెల్లవారుజామున 5 గంటల నుంచి పర్యాటకులు చేరుకుంటున్నారు. ఫోటోలతో సెల్ఫీలతో చిన్న పెద్ద తేడా లేకుండా కేరింతలు కొడుతూ పర్యటకులు ఉల్లాసంగా గడుపుతున్నారు.హోటల్స్ లో రూమ్స్ అన్ని ముందుగానే రిజర్వ్ అయిపోవడంతో చాలామంది పర్యాటకులు తమ సొంత వాహనాల్లోనే గడపవలసిన పరిస్థితి నెలకొంది. **(మిగతా 2లో..)**

# చెరువులో శ్రద్ధా తల..! నీటిని తోడేస్తున్న పోలీసులు



న్యూఢిల్లీ : శ్రద్ధా వాకర్ హత్య కేసు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆఫ్తాబ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రద్ధాను హత్య చేసిన అనంతరం ఆమె శరీరాన్ని 35 ముక్కలుగా నరికి, ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో, సమీపంలోని ఫారెస్టులో పడేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఆమె శరీర భాగాలను కనుగొనే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అయితే ఆమె తలను ఢిల్లీకి సమీపంలోని మెహ్రౌలీ వద్ద ఉన్న చెరువులో పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఆ చెరువులో ఉన్న నీటిని తోడేస్తున్నారు పోలీసులు.అక్టోబర్ 18వ తేదీన ఆఫ్తాబ్ ఓ బ్యాగ్‌తో వెళ్తున్న దృశ్యాలను గుర్తించారు. గర్ల్‌ఫ్రెండ్ శ్రద్ధా శరీర భాగాలను పడేసేందుకు అతను ఆ బ్యాగ్‌ను వాడినట్లు అనుమానిస్తున్నారు. బ్యాగ్ వేసుకుని మూడుసార్లు రౌండ్లు కొట్టినట్లు పోలీసులు గుర్తించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు ఈ నిర్ధారణకు వచ్చారు.శ్రద్ధా మర్డర్ కేసులో కీలక ఆధారాల కోసం మెహ్రౌలీ అడవిలో వరుసగా ఆరో రోజు పోలీసులు వెతికారు. మర్డర్ జరిగిన రోజున తాను డ్రగ్స్ తీసుకున్నట్లు ఆఫ్తాబ్ పోలీసులకు తెలిపాడు. నిందితుడు మారిజోనా తీసుకునేవాడని విచారణలో తెలిసింది. ఈ కేసులో విచారణ కోసం మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు పోలీసులు వెళ్లారు. స్నేహితులు, ఆఫీసు సహోద్యోగులతో శ్రద్ధా చేసిన వాట్సాప్ చాటింగ్‌కు చెందిన స్క్రీన్‌షాట్లు బయటకు వచ్చాయి. అయితే శ్రద్ధాను ఆఫ్తాబ్ చాలా హింసించినట్లు ఆ చాటింగ్ ద్వారా తెలుస్తోంది. శ్రద్ధా ముఖానికి, మెడకు గాయాలైన ఫోటో కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఢిల్లీలో ఉచిత విద్యుత్‌ను అడ్డుకునేందుకు బీజేపీ యత్నం..



న్యూఢిల్లీ : ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ నాయకులపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నిప్పులు చెరిగారు. పహార్‌గంజ్‌లో ఇవాళ ఎన్నికల ప్రచారం నిర్వహించారు కేజ్రీవాల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో ఉచిత విద్యుత్ సరఫరాను అడ్డుకునేందుకు బీజేపీ యత్నిస్తుందని మండిపడ్డారు. ఉచిత విద్యుత్ ఇస్తున్న ఆప్ ప్రభుత్వంపై బీజేపీ నాయకులు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఉచిత విద్యుత్ సరఫరా నిలిపివేయాలని బీజేపీ నాయకులు కోరుతున్నారు. ఎందుకు నిలిపివేయాలి? అని ప్రశ్నించారు. కేజ్రీవాల్ బతికున్నంత వరకు ఢిల్లీలో ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. 2019లో ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రకటించారు కేజ్రీవాల్.ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్‌కు ఒక్కసారి అధికారం ఇవ్వండి. మంచినీరు, విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేసినట్టే.. చెత్త సమస్యను కూడా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. చెత్త విషయంలో బీజేపీపై తమ పోరాటం కొనసాగుతుందని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో 250 స్థానాలకు గానూ ఆప్ 230 స్థానాల్లో గెలవాలన్నారు. అప్పుడే ఆప్ అధికారంలోకి వచ్చి.. అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఒక వేళ మళ్లీ బీజేపీ గెలిస్తే అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోతాయన్నారు.



# కాపులు అన్ని రంగాలలోనూ ముందుండాలి: ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

రాజుపాలెం ప్రజాపాలన:మనం నమ్ముకున్న వారికి మనం నమ్మకంగా ఉంటూనే... మనల్ని నమ్ముకున్న వారికి కూడా మనం అండగా ఉండటమే ముఖ్యమని,అది కాపుల లక్షణమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నియోజకవర్గ కాపు వన సమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయనతోపాటు రాష్ట్ర జలవనుల శాఖామాత్యులు అంబటి రాంబాబు, మాజీ మంత్రి శనక్కాయల అరుణ,




తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు ఉన్నారు. ఈ సందర్భంగా ఉమ్మారెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ కాపులు ముందుండాలన్నారు. విద్యా పరంగా చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రాంతంలో పేద కాపులకు విద్యా చేయూతను అందిస్తున్నామన్నారు. వృద్ధులకు కూడా ఆశ్రమం నెలకొల్పే ఆలోచన ఉందన్నారు. రాష్ట్ర జలవనుల శాఖ మాత్యులు లిఅంబటి రాంబాబులి మాట్లాడుతూ పవిత్ర భావంతో,రాజకీయాలకు అతీతంగా ఈ వన సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినిత్యం యాంత్రికంగా సాగుతున్న జీవనానికి ఇలాంటి పార్టీలకతీతమైన సమావేశాలు కుల బంధాన్ని మెరుగుపరుస్తాయన్నారు. సహాయం చేసిన వారిని మరవకపోవడమే కాపుల ముఖ్య లక్షణం అన్నారు. అందరినీ కలుపుకుపోతూ కులానికి ప్రాధాన్యత నిస్తానన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సర్వ సైన్యాధ్యక్షుడిగా అవసరమైన చోట తప్పకుండా సద్విమర్శలు చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. మా పల్లె రేపల్లె కాదని సత్తెనపల్లి అని, పునర్జీవనం అందించిందని మిమ్మల్ని అందరిని మర్చిపోన న్నారు. ఇతర ప్రముఖులు శనక్కాయల అరుణ, తులసి రామచంద్ర ప్రభు, పక్కాల సూరిబాబు తదితరులు మాట్లాడుతూ కాపుల ఐక్యత ,రాజకీయంగా ఎదగాల్సిన అవసరత, ఇతర అంశాల గురించి మాట్లాడారు. రాజుపాలెం మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో రాజుపాలెం సర్పంచ్ పులి బండ్ల అశోక్, ముప్పాళ్ళ జెడ్పిటిసి సిరిగిరి చంద్రకళ, ఆకుల శివయ్య , సదనం సత్యవతి,గోపు అప్పమ్మ ,వెంపా జ్వాలా నరసింహారావు,లేళ్ళ వెంకట రావు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు ఉన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో చోరీ



నూజివీడు నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో రెండు ఎల్ఈడి టీవీలను గుర్తుతెలియని అగంతకులు చోరీ చేశారు. గత ఆదివారం జరిగిన చోరీ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఎంపీడీవో జి రాణి హెల్త్ గ్రౌండ్స్ లో సెలవులో ఉన్నారు. అసలు ఆదివారం సెలవు కావడంతో పక్కా ప్రణాళికతోనే ఎంపీడీవో కార్యాలయంలో ఎల్ఈడి టీవీలను అగంతకులు చోరీ చేసి ఉంటారని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణానికి దూరంగా ఉండడం అందునా సెలవు కావడంతో అధికారి ఏ ఒక్క సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం, సీసీ కెమెరాలు కూడా లేకపోవడం అగంతకులకు చోరీ చేయడం సునాయాసంగా మారిందని చెప్పక తప్పదు. అర్ధరాత్రి వేళ తలుపులు బద్దలు కొట్టి 1.70 లక్షల విలువైన రెండు ఎల్ఈడి టీవీలను అగంతకులు చోరీ చేసినట్లు అధికారులు గుర్తించారు. సెలవులో ఉన్నప్పటికీ సమాచారం అందుకున్న ఎండిఓ జి రాణి ఆదేశంతో కార్యాలయ సూపరింటెండెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ సి సి ఎస్ సి ఐ సి హెచ్ మురళీకృష్ణ నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని సంఘటనా స్థలానికి పంపారు. ఘటనా స్థలికి చేరుకున్న సిసిఎస్ సిఐ సిహెచ్ మురళీకృష్ణ, క్లూస్ టీం బృందం కార్యాలయ పరిసరాలను పూర్తిగా పరిశీలించారు. నేరం జరిగిన తీరు వేలిముద్రలు సేకరించిన అనంతరం దర్యాప్తు ముమ్మరం చేస్తామని మురళీకృష్ణ స్పష్టం చేశారు. ఈ సంఘటన పట్టణంలో ధావనలం లా వ్యాప్తి చెందడంతో సంచలనంగా మారింది.

## మంచు దుప్పటి కప్పుకున్న అరకు లోయ..

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు పర్యాటకులు అధికంగా సందర్శిస్తున్న మాడగడ మేఘసంద్రాన్ని.. ఈరోజు తెల్లవారుజామున అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ సందర్శించారు.తెలుగు రాష్ట్రాల వారినే కాకుండా భారత దేశంలో అన్ని మూలల నుంచి అరకులోయ ను సందర్శించే వారి సంఖ్య అధికంగా ఉందని అన్నారు ఎమ్మెల్యే ఫాల్గుణ. అరకులోయకు దగ్గర్లో ఇంత అద్భుత సౌందర్యం ఉండడం మన అదృష్టం అన్నారు. ఈ వ్యూ పాయింట్ కి సంబంధించి పార్కింగ్ రహదారి సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని అరకులోయ సి ఐ జి డి బాబు చెప్పారు.

## విద్యార్థులకు విజ్ఞాన దీపికలు గ్రంథాలయాలు....

పల్నాడుజిల్లా, దుర్గి ప్రజాపాలన ప్రతినిధి: విద్యార్థులకు విజ్ఞాన దీపికలు గ్రంథాలయాలు అని జడ్పీటీసీ శెట్టి పల్లి యలమంద అన్నారు.ప్రజలు, విద్యార్థులు ఖాళీ సమయాల్లో గ్రంథాలయాలకు వచ్చి మంచి మంచి పుస్త కాలు చదువుకోవడం వలన విజ్ఞానం పెరు గుతుందని ఆయనతె లిపారుదుర్గిస్థానికశాఖా గ్రంథాలయములో



నవంబర్ 14నుండి జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ఆదివారం తో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మా ట్లాడారు. వారోత్సవా లు సందర్భం గా విద్యా ర్థులకు జిల్లా గ్రంథాల య సంస్థ ఆదేశాలు మేరకు వివిధ రకాల పోటీలు నిర్వహించా రు.ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థు లకు యోగ్యత ప్రశంసా పత్రం,బహుమతులను జడ్పీటీసీ యల్ల మంద అందజే శారు. అనంతరం దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఉపాధ్యాయులు యెనుముల ఏడుకొం డలు మాట్లా డుతూ విద్యార్థులను ప్రోత్స హించేదుకు గ్రంథాల య సంస్థ ప్రతి సంవ త్సరం వారోత్సవాలు నిర్వహించడం మంచి పరిణామమని,గ్రామీణ గ్రంథాలయాల్లో మంచి మంచి పుస్తకాలు తో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకా లు ఉంటాయని విద్యార్థులు గ్రంథాల యాలను ఉపయోగిం చుకుని ఉన్నత స్థానం లో ఉండాలని కోరా రు.క్విజ్ పోటీల్లో సీక్రెట్ హార్టు పబ్లిక్ స్కూల్ జట్టు విద్యార్థులు విజయం సాధించారు. రన్నింగ్ లో ఎ.పి.మోడల్ స్కూల్, సీక్రెట్ హార్ట్ పబ్లిక్ స్కూల్,జడ్పీ హెచ్.ఎస్. విద్యార్థులు,స్కిప్పింగ్ లో సీక్రెట్ హార్ట్, సాయితేజ, జడ్పీ హెచ్.ఎస్,కె.జి.బి.వి.వ్యాసరచనలో శ్రీహర్ష,ఎపి.మోడల్ స్కూల్, కె.జి.బి.వి,జడ్పీ హెచ్.ఎస్,డ్రాయింగ్ లో ఎపీ.మోడల్, సాయితేజ, శ్రీహర్ష, సీక్రెట్ హార్ట్, కె.జి.బి.వి.పాఠశాలల విద్యార్థులు వరసగా 1నుంచి 5 బహుమతులు సాధించారు. అనంతరం ఇన్చార్జి గ్రంథాలయ అధికారిణి మాచర్ల మెర్సి మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగిన వారోత్సవాలు ఆదివారం తో ముగిశాయని, విజయవంతంగా జరగడానికి సహకరించిన వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు,ముఖ్యంగా గ్రంథాలయానికీ సున్నం పూయించిన సర్పంచ్ చాట్ల శాంతరమేష్ కు ధన్యవాదాలు తెలిపారు.ఫోటోరైటప్:–గ్రంథాలయములో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్పీటీసీ.

# కోవ్వూరుకు వారసొడుస్తున్నాడు..?

నెల్లూరు, నవంబర్ 20: నెల్లూరు జిల్లాలో టీడీపీకి అనూకూలంగా ఉండే నియోజకవర్గాల్లో కోవూరు ఒకటి. టీడీపీ ఆవిర్భావం తరువాత జరిగిన ఎన్నికల్లో ఇక్కడ టీడీపీనే ఎక్కువ శాతం విజయం సాధించింది.. నల్లపురెడ్డి కుటుంబికులు టీడీపీలో ఉండటంతో వారి పలుకుబటి ఆ పార్టీకి బాగా కలిసోచ్చింది.. అయితే నల్లపురెడ్డి కుటుంబీకులు ఇప్పుడు వైసీపీలో కొనసాగుతున్నారు. కోవూరు నియోజకవర్గంలో ప్రధానంగా టీడీపీ – వైసీపీ మధ్య పోరు నడుస్తుంది. బీజేపీ, జనసేన గత ఎన్నికల్లో నామమాత్రంగాగే ఓట్లు రాబట్టాయి.. వచ్చే ఎన్నికల్లో కూడా ఈ టీడీపీ, వైసీపీల మధ్య గట్టి పోటీ ఉండేలా కనిపిస్తోంది. జనసేన బీజేపీలు కలిసిన నియోజకవర్గంపై పట్టుసాధించలేక పోయాయి. అయితే కోవూరు టీడీపీలో ఆదిపత్య పోరు మాత్రం వదలడం లేదు. పార్టీ గెలుపు కంటే ఎమ్మెల్యే టికెట్ లక్ష్యంగా ఆ ముగ్గురు నేతలు పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. 2019లో ఓటమిపాలైన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వచ్చే ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఇస్తే వారసుడిని బరిలోకి దించాలని ఆలోచనలో ఉన్నారు. అయితే గత ఎన్నికల్లో చివరి వరకూ కోవూరు టికెట్ కోసం ప్రయత్నించి పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి భంగపడ్డారు. ఈ సారి టికెట్ కోసం ఆయన కూడా గట్టిగా ప్రయత్రిస్తున్నారని సమాచారం. టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లరెడ్డి కోవూరు ఎమ్మెల్యే టికెట్ కోసం తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఇలా ఒక పార్టీ టికెట్‌పై త్రిముఖ పోరు నెలకొంది..గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిన పోలంరెడ్డి మూడేళ్లు పాటు టీడీపీకి దూరంగా ఉన్నారు. ఎక్కడా టీడీపీ కార్యక్రమాలకు కూడా హాజరుకాలేదు. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంతో పోలంరెడ్డి దూకుడు పెంచారు. కోవూరులో గ్రావెల్, మట్టి మాఫియా ఆరోపణలతో ఎమ్మెల్యేగా నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలో కూడా ప్రజలు ఆశించిన స్థాయితో అభివృద్ధిని సాధించలేక పోయారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగుపరచలేదు. గతంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో ప్రజలు టీడీపీపై ఆసక్తి చూపుతున్నారు. కొద్దిరోజల క్రిందటే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అధిష్టానం ప్రసన్నపై సీరియస్ అయింది. గతంలో మంచి గ్రాఫ్ ఉన్న నేతలకు మాత్రమే టికెట్ ఇస్తామని జగన్ స్పష్టంగా చెప్పారు.. ప్రసన్న ప్రజల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొటున్న నేపథ్యంలో ఇది ఇలానే కొసాగితే వచ్చే ఎన్నికల్లో ఆయనకు ఎమ్మెల్యే టికెట్ కష్టమేనని రాజకీయ గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే ఎమ్మెల్యే పని తీరుపై ఆ పార్టీ నేతలే కొంత అసంతృప్తిగా ఉన్నారని.. మండల నాయకులు తాను చెప్పింది వినకపోతే నిర్మొహమాటంగా పార్టీ నుంచి బయటకు పంపుతున్నారనే టాక్ ఉంది.. మరో పక్క టీడీపీ బాదుడే బాదుడు కార్యక్రమం నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. వైసీపీ గడపగడప కంటే టీడీపీ కార్యక్రమానికే ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. దీంతో కోవూరులో టీడీపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.. వైసీపీ మాత్రం ప్రభుత్వం ఇస్తున్నసంక్షేమ పథకాలే తమను గట్టెంక్కించగలవని వైసీపీ భావిస్తుంది.మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోవూరు టీడీపీ ఇంచార్జిగా ఉన్నారు.. ఇప్పుడు ఆయన వారసుడు దినేష్ రెడ్డికి అవకాశం దక్కింది. ఈమేరకు దినేష్‌కు టీడీపీ అధిష్టానం నియోజకవర్గ ఇంఛార్జిగా బాధ్యతలను అప్పగించింది. ఇప్పటికే పలు నియోజకవర్గంలో దినేష్ రెడ్డి విస్తృతంగా పర్యటిస్తున్నారు. దీంతో రాబోయే ఎన్నికల్లో వైసీపీ తరఫున నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని ఎదుర్కోబోయేది దినేష్ రెడ్డి అని అందరూ భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకుని గెలుపే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా నియోజకవర్గాల్లో విభేదాలు లేకుండా సమన్వయంతో ముందుకు పోతున్నారు. వారసుడు ఎంట్రీతో నియోజకవర్గంలో టీడీపీ బాగానే బలపడుతుందని సమాచారం.. ఇప్పటికే కోవూరు టికెట్ ఆశిస్తున్న వారితో ఆ పార్టీ నుంచి ముగ్గురు నేతలు ప్రయత్నిస్తున్నారు.. అయితే అధిష్టానం టికెట్ ఎవరికి ఇస్తుందో వేచి చూడాల్సిందే..

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



నూజివీడు నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: పుస్తక పఠనంతోనే ప్రతి ఒక్కరూ విజేతలు కాగలరని వక్తలు పేర్కొన్నారు. నూజివీడు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ బాయ్స్ హై స్కూల్ ఆవరణములో గల ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఆదివారం ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, రిటైర్డ్ ఎంఈఓ గోవిందరాజు, ఎండోమెంట్ రిటైర్డ్ ఈవో చెందక రాజా రామ్మోహన్ రావు, ప్రముఖ కవి ఈమని శేషయ్య లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి తరగతి గదిలోని చదువుతోపాటుగా గ్రంథాలయానికి హాజరు కావడం విధిగా నిర్ణయించుకోవాలన్నారు. గ్రంథాలయంలోని గ్రంథపఠనంతో ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఎంతో సులువుగా ఉంటుందని తెలిపారు. ప్రతి వ్యక్తికి ముంజేతి కంకణం వలె పుస్తకం హస్తభూషణం గా ఎదగాలని సూచించారు. రోజు ఏదో ఒక పుస్తకం చదువుతూ ఉంటే కొత్త కొత్త విషయాలు కొత్త పరిజ్ఞానం అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. సెల్ఫోన్, ఇంటర్నెట్ వంటి మాయాజాలంలో కొట్టుకుపోకుండా భవిష్యత్తుపై ప్రణాళికలతో ముందడుగు వేయాలని అన్నారు. అందుకోసం గ్రంథాలయాలకు వచ్చి విజేతలైన వారి జీవిత చరిత్రలు, జీవన గమనాలను చదివి తెలుసుకోవడంతోనే మీరు కూడా గొప్ప విజేతలు కాగలరని స్పష్టం చేశారు. ప్రథమ శ్రేణి శేఖర్ గ్రంథాలయాధికారి బీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏటా నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం అని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం అన్ని విద్యాసంస్థలు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సామాజికవేత్తలు, కవులు, పాఠకుల సహాయ సహకారాలతో వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థి దశ నుండి చిన్నారులను గ్రంథాలయానికి రప్పించడం, వారిని గ్రంథ పఠనం వైపు మళ్ళించి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడమే గ్రంథాలయాల వారోత్సవాల లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సిబ్బంది నాగలక్ష్మి, యశ్వంత్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు

# గందల మణి దారుణ హత్య



నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం పంటపాలెం లో ఐదు రోజుల క్రితంగందల మణి అనే వ్యక్తి దారుణం హత్య. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తని ప్రియుడితో కలిసి హత్య చేసిన భార్య శోభ... భర్త మణి ని అర్ధరాత్రి ప్రియుడితో కలిసి హత్య చేసి గోని సంచిలో మూటగట్టి పక్కనే ఉన్న నక్కల కాలవలో వేసిన వెళ్లిన ప్రియుడు. ముందుగా అనుకున్న పథకం ప్రకారం మంగళవారం భర్త మణి కి ఫుల్ గా మద్యం తాగించి అర్ధరాత్రి ప్రియుడు భరత్ కుమార్ రెడ్డికి ఫోన్ చేసి మత్తులో ఉన్న మణి హతమార్చి మృతి చెందిన తర్వాత అక్కడే పాల్గొన్న నలుగురు తో కలిసి మద్యం తాగిన ప్రియుడు భరత్... మృతదేహాన్ని కనపరచకుండా చేసేందుకు గోని సంచల మూట కట్టి పక్కనే ఉన్న కాలవలో పడేసి వెళ్లిపోయారు. ఏమీ తెలియని అమాయకురాల్ల బంధువుల దగ్గరకు వెళ్లి మంగళవారం అర్ధరాత్రి నుండి నా భర్త మణి కనిపించడం లేదని కుటుంబ సభ్యులకు తెలియజేసింది. మృతుడి భార్య మాటల పై అనుమానంతో పోలీసులు లోతుగా విచారించగా విచారణలో నిజాలు మృతుడి భార్య శోభ... గత రెండు రోజులు నుండి పోలీసులు పడవలు సహాయంతో గాలింపు చర్యలు చేపట్టి ఈరోజు ఉదయం నక్కల కాలవలో మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు.



# పోలవరం నత్తనడక...



ఏలూరు, నవంబర్ 20: పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగడం లేదని పీపీఏ నివేదిక వెల్లడించింది. ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని వివరించింది. గత ఏడాది కాలంలో కీలకమైన భూసేకరణ, పునరావాసం పనులు కేవలం 1.97 శాతమే పూర్తయ్యాయని తెలిపింది. మొత్తం పనుల్లో ఏడాదిలో జరిగినవి 5.4 శాతం మాత్రమేనని చెప్పింది. ఇందులోనూ అత్యంత ప్రధానమైన బెడ్ వర్క్స్ లో పురోగతి 0.99 శాతమే. భూసేకరణ, పునరావాస పనులు 2021 అక్టోబర్ 31 నాటికి 20.19 శాతం జరిగితే, 2022 అక్టోబర్ 31 నాటికి పూర్తయింది. 22.16 శాతమే. మొత్తంగా ప్రాజెక్టులో హెడ్ వర్క్స్, కాలువలు అన్నీ కలపి నిరుడు అక్టోబర్ 31 నాటికి 42.56 శాతం పూర్తయితే, ఈ ఏడాది అక్టోబర్ నాటికి అది అతి కష్టం మీద 47.96 శాతానికి చేరింది. ఈనెల 16వ జరిగిన పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సమావేశంలో సంబంధిత ఇంజినీర్లు ఇచ్చిన ప్రజెంటేషన్ ప్రకారమే ప్రాజెక్టులో 50 శాతం పనులు పూర్తి కాలేదు. ప్రాజెక్టులో కొన్ని పనులు చేసే గుత్తేదారులను తొలగించారు. ఆ స్థానంలో కొత్త గుత్తేదారులను ఎంపిక చేయలేదు. బెడ్ వర్క్స్ లో ఎడమ వైపు నావిగేషన్ కాలువ, లాక్ కు సంబంధించిన పనిని ముందుగానే ముగిస్తూ.. 2020 జులై ఎనిమిదవ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనిని ఇప్పటి వరకు మరొకరికి అప్పగించలేదు. ఎడమ కాలువకు సంబంధించి మిగిలిన 5 ప్యాకేజీల పనుల కాంట్రాక్టర్లను రెండేళ్ల క్రితం తొలగించినా ఇప్పటి వరకు కొత్త వారిని ఎంపిక చేయలేదు. డిస్ట్రిబ్యూటరీ పనులు అయితే ఎప్పుడు చేపడతారో, ఎప్పటికి పూర్తవుతాయో చెప్పలేని పరిస్థితి. 2017 – 18 సంవత్సరం ధరల ప్రకారం రూ.55,656.87 కోట్ల సవరించిన అంచనాను కేంద్రానికి పంపారు. ఆర్థిక శాఖ ఆధ్వర్ంలోని కమిటీ రూ.47,725..74 కోట్లకు సిఫార్సు చేసింది. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ అంగీకరించలేదు. 2013 – 14 ధరల ప్రకారమే చెల్లిస్తామని చెప్పింది. అదే జరిగితే తాజా అంచనాలో సగం కూడా రాదు. ఈ క్రమంలోనే తాజా వ్యయాన్ని ఆమోదించాలంటూ రాష్ట్రం పంపిన దస్త్రం రెండేళ్లుగా అటూ ఇటూ తిరుగుతూనే ఉంది. తుది ఆమోదంతో సంబంధం లేకుండా మొదట 41.15 మీటర్ల వరకు నీటి నిల్వకు వీలుగా రూ.10 వేల కోట్లు ఆడ్ హక్ గా విడుదల చేయాలని రాష్ట్రం కోరినా దానికీ అతీగతీ లేదు. పైగా గతంలో చెల్లించిన బిల్లులుపైనే ఆడిట్ పలు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. తాగునీటి సరఫరాకు అయ్యే మొత్తాన్ని ప్రాజెక్టు నిర్మాణ వ్యయంలో భాగంగా చూడాలన్న రాష్ట్ర వినతిపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీపీఏ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే ఉన్నాయి. మొదట 41.15 మీటర్ల వరకు నీటిని నిల్వ చేసి పాక్షిక ప్రయోజనాలు కల్పించేందుకు రూ.10,485.38 కోట్లు అవసరం అవుతుందని అంచనా వేసి ఆరు నెలలు దాటింది. కానీ ఇప్పటి వరకు ఏమీ జరగలేదు. తాజా నివేదిక ప్రకారం 2022 అక్టోబర్ వరకు రూ.20,174.24 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత రూ.15,970.53 కోట్ల పనులు చేశారు. దీనిలో కేంద్రం రూ. 13,097 కోట్లు తిరిగి ఇచ్చిందని, మరో రూ.2,873 కోట్లు రావాల్సి ఉందని తాజాగా ఏపీ పీపీఏకు ఇచ్చిన నివేదిక వెల్లడించింది.

## ఉచిత నిర్బంధ విద్యాహక్కును 3-18 సంవత్సరాల బాలలకు అమలు చేయాలి



శ్రీకాళహస్తి: పీపుల్స్ వాయిస్ ఫర్ చైల్డ్ రైట్స్ (పి.వి సి.ఆర్),బాలల హక్కుల ప్రజాధ్వని ఆధ్వర్యలోబాలల ఉచిత నిర్బంధ విద్యా హక్కును 3-18 సంవత్సరాల బాలలకు అమలు చేయ్యాలని, నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం బాలికల డ్రాపౌట్స్, బాల్యవివాహాలు అధిక స్థాయిలో ఉన్నందున వాటిని అరికట్టడానికి పంచాయితీ పరిధిలో ప్రతి వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేయాలని, అదేవిధంగా చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ ఆఫీసర్( సీఎంపిఓ) బాల్య వివాహాల అధికారులను మండల స్థాయిలో పూర్తి కాలం ఉద్యోగులను నియమించాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో కౌమార బాలికల కొరకు ఇన్సులేటర్స్ ,వారికి రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయ్యాలని పీవీసీఆర్ రాష్ట్ర స్థాయి ప్రతినిధులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గారికి, రాష్ట్ర స్పీకర్ తమ్మినేని సీతారాం గారికి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గారిని కలసి వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీవీసీఆర్ రాష్ట్ర అధ్యక్షులు జల్లా. లలితమ్మ,వివిధ జిల్లాల ప్రతినిధులు కె.వి రమణ ప్రగతి సంస్థ డైరెక్టర్ (తిరుపతి), జిల్లేల. శేషగిరి రావు (డా.అంబేద్కర్ కోనసీమ జిల్లా),సంధ్యా నాని (ఏలూరు జిల్లా),తాండ్ర.సునీల్ (శ్రీకాకుళం),బి. హరి వెంకట రమణ(విశాఖపట్నం),అప్పల నాయుడు (విజయనగరంజిల్లా) తదితరులు పాల్గొన్నారు.

## దానాలన్నింటిలో అన్నదానం మిన్న



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్.20.:స్వర్గీయ నందమూరి తారక రామారావుశత జయంతి సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిఅన్న క్యాంటీన్ నందు 24వ రోజు ఆదివారం పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామానికి చెందిన మంతెన అర్జున్ మరియు ఆర్యన్ వర్మ గార్ల సహకారంతో 310 మంది పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన భోజనం తెలుగుదేశం పార్టీ నాయకులు అందించడం జరిగింది. బాపట్ల ప్రజల ఆకలి తీర్చలన్న నరేంద్ర వర్మ,ఆశయసాధన కు తమ వంతు తోడ్పాటు అందించిన మంతెన అర్జున్ మరియు ఆర్యన్ వర్మగార్ల కుటుంబానికి ఆ భగవంతుని కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్ష,వేగేసిన నరేంద్ర వర్మ తెలిపారు.

## 54 ఎంఎం రాయిని ఆరోగ్య శ్రీ ద్వారా తొలగించిన శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్య బృందం



చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : చీరాల శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ లో, అరుదైన శస్త్ర చికిత్సను, విజయ వంతంగా పూర్తిచేసి, మరో సారి తమ ఘనతను హాస్పటల్ సిబ్బంది నిరూపించుకున్నారు. ఆదివారం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలే కరుల సమావేశంలో, యండి.డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ,చీరాల రూరల్ ప్రాంతానికి చెందిన లక్ష్మీ తిరుపతమ్మ కిడ్నీలో రాళ్లు మరి యు మూత్రసమస్యతో, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ లో చేరారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి మరియు ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ ఎస్.వి.కృష్ణారావు, డాక్టర్ పాల్ వైద్యబృందం కిడ్నీలో రాళ్లు మరియు54 ఎంఎంసైజ్ పైన గల రాయి యూరిన్ బ్లాడర్ లో ఉందని గుర్తించి, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా, ఆపరేషన్ చేసి, ఆ రాయిని విజయవంతంగా తొలగించారు. మరియు కిడ్నీలో రాళ్లకు, మూత్ర సమ స్యలకు మరియు కిడ్నీ పేషెంట్లకు డయాలసిస్ వైయస్సార్ ద్వారా, చీరాలలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ నందు, ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా యూరాలజిస్ట్ డాక్టర్ ఎస్వీ కృష్ణారావు మాట్లాడుతూ, కిడ్నీ జబ్బులను అశ్రద్ధ చేయకూడదని, ప్రతి రోజు మూడు నుండి నాలుగు లీటర్ల మంచినీళ్లు తీసుకోవాలని, ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు, మొదటి దశలోనే గుర్తించి, వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ముఖేష్ రెడ్డి, అనస్తీషియన్ డాక్టర్ పాల్ మరియు జనరల్ మేనేజర్ తాడివలస సురేష్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం బాలికలు మనోధైర్యం అలవర్చుకోవాలి :జడ్పిటిసి ఒమ్మి బిందు మాధవి రఘురామ్



కాకినాడ జిల్లాజగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి:బాలికలు మనోధైర్యం అలవరచుకోవాలి, ఝాన్సీ లక్ష్మీభాయి ని ఆదర్శంగా తీసుకోవాలి - జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవీ రఘురామ్ మణికర్ణిక యువజన సేవ సంఘం...... మొదటి కార్యక్రమం,ఝాన్సీ లక్ష్మి భాయ్ జయంతి సందర్భంగా మహిళా ఆత్మ రక్షణ శిక్షణ కార్యక్రమం ఈరోజు జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవీ రఘురామ్, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది... ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవీ రఘురామ్ మాట్లాడుతూ బాలికలు మనోధైర్యం అలవరచుకోవాలి, ఝాన్సీ లక్ష్మీభాయి ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు,వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ మహిళలు పురుషుల కంటే తక్కువ కాదని, అటు మానసికంగానూ, సారీరకంగాను బలంవంతులు కావాలన్నారు, ఆత్మ రక్షణ మెలుకువలు నేర్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మణికర్ణిక యువజన సంఘం ప్రెసిడెంట్ గున్నబత్తుల అనూష మాట్లాడుతూ ప్రతీ ఆడపిల్ల ఒక ఝాన్సీ లక్ష్మి ల తయారు అవ్వాలని ఆశయంతో ఈ సంస్థ స్థాపించానని ఈ సమాజంలో ఆడపిల్లకి రక్షణ కొరకు ఎన్ని చట్టాలు ఉన్న అవి దుర్ఘటన జరిగినాక స్పందిస్తున్నాయి కాబట్టి అలాంటి ఘటనలు జరగకుండా ఆడపిల్ల ఆపద వచ్చినప్పుడు ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని కాకుండా తనంతట తానే ఆత్మ రక్షణ చేసుకోవాలని ఈ ఆత్మ రక్షణ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పడం జరిగింది... ఆడపిల్లలు నేర్చుకున్న టెక్నిక్స్ ని ఈరోజు మహిళా శక్తీ ప్రదర్శనగా చేయించడం జరిగింది...గ్రామ ఉప సర్పంచ్ బండారు రాజా,ఎంపీటీసీ జయరాజు, హైస్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ కరాటే మాస్టర్ రమణ వందన యూత్ ఆర్గనైజషన్ ప్రెసిడెంట్ పులి ప్రసాద్, మణికర్ణిక సభ్యులు గున్నబత్తుల వీరబాబు మొగలంక శ్రీనివాస్ ,సుంకర సతీష్ కర్రీ జయ పాల్గొన్నారు

## సి.పి.యస్.ను రద్దు చేయాలి.. జి.హృదయరాజు.ఎ.పి.జె.ఎ.సి.జనరల్ సెక్రటరి...



పల్నాడు జిల్లా, నరసరావుపేట ప్రజాపాలన ప్రతినిధి: ం ఎ.పి.లో 1,86000 మంది ఉద్యోగ,ఉపాధ్యాయులు ప్రధాన సమస్య సి.పి.యస్.ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఎ.పి.టి.ఎఫ్ జనరల్ సెక్రటరీ జి.హృదయ రాజు డిమాండ్ చేసారు. ఆదివారం నరసరావుపేట లోని ఎ.పి.టి.ఎఫ్. కార్యాలయం లో జరిగిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కు పెన్షన్ ప్రాథమిక హక్కులాంటిదని,,సి.పి.యస్.కు హామీ ఇవ్వని రాష్ట్రలలో సైతం సి.పి.యస్.రద్దుకై అడుగులు వేస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ లో వెంటనే సి.పి.యస్..రద్దుకు తీర్మానం చేయాలని కోరారు..ఉద్యోగులు ప్రజలలో భాగమేనన్న విషయాన్ని పాలకులు మరువరాదని,,వారిని భారంగా చూపడం సరికాదన్నారు...ఉద్యోగుల సమస్యలు ప్రస్తావించిన ప్రతీ సారి క్రొత్త సమస్యలు సృష్టిస్తున్నారని,ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల వేతనాలకు సైతం ఎదురు చూపులు చూడాల్సిన పరిస్థితులు కల్పిస్కున్నారని,పి.ఫ్,,ఎ.పి.జి.ఆర్.ఐ..సొమ్ముకై ఒక సంవత్సర కాలం ఎదురుచూడాల్సిన దుస్థితి గతం లో ఎప్పుడూ లేదన్నారు...ఇదే విధానాలు కొనసాగితే భవిష్యత్తులో ఉద్యోగ,ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్దమని తెలియచేసారు..ఈ సమావేశంలో ఎ.పి.టి.ఎఫ్,, ఎ.పి.జె.ఎ.సి.జిల్లా,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం



సత్తైనపల్లి ప్రజాపాలన: శరభయ్య హైస్కూల్ గ్రౌండ్ లో శనివారం రాత్రి అఖండ జ్యోతి నీ నరసరావుపేట మాజీ యార్డ్ చైర్మన్ కడియాల రమేష్, శాంతి ఆశ్రమం ట్రస్ట్ సత్తైనపల్లి శాఖా అధ్యక్షులు చెరుకూరి వెంకట్రావు వెలిగించారు. అనంతరం అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం మరియు పార్వతీ పరమేశ్వరులకు 36 మంది మహిళలచే విశేష హారతి జరిగింది. అనంతరం పూజ్య శ్రీ హిమాలయ గురువు గారిచే విశేషముగా అఘోర భస్మాభిషేకములు జరిగాయి. ఈ కార్యక్రమంలో సుమారు 8 వేల మంది భక్తులు హాజరై. హిమాలయ గురుదేవులు వారి దివ్య ఆశీస్సులు పొందారు సత్తైనపల్లి మున్సిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మి తులసి సాంబశివరావు,మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, గుంటూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరావు రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నెం శివనాగ మల్లేశ్వరరావు, శాంతి ఆశ్రమం ట్రస్ట్ సత్తైనపల్లి శాఖా ఉపాధ్యక్షులు నల్లబోతు అచ్చయ్య, గండు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొండ్రు వెంకట్రావు,సహయ కార్యదర్శులు కంబాల శ్రీనివాస్, కోండ్రు హనుమంతరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాస రావు. తెలుగు యువత నాయకులు. డాక్టరు వడ్డంపూడి పవన్ కుమార్. కనకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు సింగరి మధుసూదన్ రావు. మున్సిపల్ కౌన్సిలర్స్ కే లక్ష్మి... అవ్వారు శ్రీనివాసరావు, లోక మాధవ, శాంతి ఆశ్రమం ట్రస్ట్ సభ్యులు కొల్ల వెంకటేశ్వరరావు, పోట్ల ఆంజనేయులు గడ్డం రాంబాబు.. కంబాల ఆనంద్ .గంగూరి వెంకట్రావు, పోట్ల వెంకటేష్ . కొరటాల శేషగిరిరావు. . గండు శ్రీనివాసరావు. ఆళ్లసీతాపతి, మార్కెట్ రాజు .దర్శనాల తిరుపతయ్య, వేణు. అమరయ్య. వినోదు. ప్రకాష్. టీ రామ తిరుపతిరావు. తదితరులు పాల్గొన్నారు

## అత్యంత ఘనంగా కవయత్రి మొల్ల మాంబ విగ్రహావిష్కరణ



చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : చీరాల గడియారంస్తంభం సెంటర్లో, కవయిత్రి మొల్లమాంబ విగ్రహావిష్కరణ మహోత్సవం,చీరాల నియోజకవర్గ కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో, అత్యంత ఘనంగా, కనులపండువగా జరిగింది. ముఖ్యఅతిథులుగా చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, సి.ఐ.డి. ఎస్పీ కె.జి.వి.సరిత,గౌరవ అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ కుమ్మర ఆంధ్రప్రదేశ్ శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం, చీరాల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కరణం వెంకటేష్, చీరాల మున్సిపల్చైర్మన్ జంజనం శ్రీనివాసరావులు హాజరై, కవయిత్రి మొల్ల మాంబ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, చీరాల మున్సిపల్ కమిషనర్ ఏసయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, చీరాల నియోజకవర్గ శాలివాహన (కుమ్మరి) సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

**వైభవంగా కార్తిక వన సమారాధన**

చీరాల నియోజకవర్గ కుమ్మరి(శాలివాహన) సంఘం ఆధ్వర్యంలో, కార్తీక వన సమారాధ న కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న శాలివాహన (కుమ్మరి) సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సంపూర్ణ సహకారం అందజేస్తాం: ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లు



వేటపాలెం, నవంబర్ 20, ప్రజాపాలన : యాదవ కమ్యూనిటీ హాల్ పునర్ నిర్మాణం కోసం, తమ వంతు సంపూర్ణ సహకారం అందజేస్తామని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబులు హామీ ఇచ్చారు. చీరాలనియోజకవర్గ పరిధిలో, వేటపాలెంమండలం,కొత్తపేట పంచాయితీ, మూడు రోడ్ల సెంటర్లో, క్షీరపురి శ్రీకృష్ణ యాదవ కమ్యూనిటీ హాలు పునర్మిర్మాణం కోసం, అఖిలభారత యాదవసంఘం వారు ఏర్పాటుచేసిన సమావేశంలో, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సిపి నియోజకవర్గ ఇంఛార్జ్ కరణం వెంకటేష్ బాబు మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పాల్గొన్నారు. భవిష్యత్ కార్యాచరణ పై సమీక్షించి, తమవంతు సంపూర్ణ సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాస రావు, మించాల సాంబశివరావు,బుర్ర వెంకట్రావు, బుర్ర మురళి, పెరుగు భాస్కర్, ఆతిన వెంకట్రావు, బుర్ల సాంబశివరావు, సాయిల వాసు దేవ్, హచ్ రమేష్, చీరాలయాదవసంఘం నాయకులు, క్షీరపురి శ్రీకృష్ణ యాదవ కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. - చీరాల ప్రాంతీయ సూర్య బలిజ సంఘీయుల కార్తీక వనసమారాధన మహోత్సవ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా, చీరాల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొని, సూర్య బలిజ సంఘీయుల ఐక్యత స్ఫూర్తిదాయకమని అభినందించారు.

## రాజేంద్రప్రసాద్ కు,ప్రతిష్టాత్మక అవార్డు రావడం ఆనందంగా ఉంది: పేరాల హై స్కూల్ హెచ్ఎం.బి.సాల్మన్ రాజు



చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : పేరాల ఆంధ్ర రత్న పురపాలక ఉన్నత పాఠశాల లో, పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కౌతరపు రాజేంద్రప్రసాద్ కు, ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం ఆనందంగా ఉందని, పాఠశాల హెచ్ఎం. బి. సాల్మన్ రాజు హర్షం వ్యక్తం చేశారు. డా.చివుకుల. హనుమంతరావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో,డా.ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ అవార్డ్స్, 12వ రాష్ట్ర స్థాయి "విజ్ఞాన్ గురు పురస్కార్",ఆదివారం ఉదయం గుంటూరు మాజేటి గురవయ్య కాలేజ్ కమ్యూనిటీ హాల్ లో అందుకున్నారు. భైరిశెట్టి మల్లిఖార్జున రావు, కళ్యాణం వేంకట రమణ, డా. కె. రామ మోహన రావు,డా.కప్పగంతుల రామకృష్ణ,డా. సి.హెచ్. నాగేశ్వరరావు, రాయపాటి శివనాగేశ్వరరావు,డా.జె.వి.షణ్ముఖకుమార్, ఏ.ఏ. మధుకుమార్ తదితరుల సమక్షంలో, ఘనంగా సన్మానించారు. ఈ అవార్డు కి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు, సహఉపాధ్యాయులు పవని భానుచంద్రమూర్తి తదితరులు అభినందనలు తెలియజేశారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

Activate Windows

ప్రజాపాలన


సంపాదకీయం

సోమవారం 21, నవంబరు 2022

# రాజకీయాలకు కేరాఫ్ రాజ్‌భవన్

రాజ్యాంగబద్ధంగా వ్యవరించాల్సిన గవర్నర్లు రాజ్‌భవన్‌లను రాజకీయాలకు కేరాఫ్‌గా మారుస్తున్నారు. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు వారధిలా ఉండాల్సిన గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాలను ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. తాము గతంలో పనిచేసిన పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయకుండా కేంద్రం ఆదేశాల మేరకు పనిచేస్తుండటం శోచనీయం.ఎన్డీయే మిత్రపక్షాలు కాని రాష్ట్ర ప్రభుత్వాలున్న దగ్గర గవర్నర్లు కేంద్రానికి అనుకూలంగా పనిచేస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రాష్ట్రాలకున్న అధికారాలను కొల్లగొడుతూ సమాఖ్యస్ఫూర్తికి విఘాతం కలిగించేలా కొందరు గవర్నర్ల ప్రవర్తన ఉంటున్నదనే ఆరోపణలు వస్తుండటం గమనార్హం. రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లులు చట్టాలుగా మారకుండా కాలయాపన చేస్తున్నారు. ఆ పదవికే కళంకం వచ్చేలా గవర్నర్లు పనిచేస్తుండటం విడ్డూరం. ఢిల్లీ, కేరళ, తమిళనాడు, తెలంగాణ గవర్నర్లు ఈ కోవలో ముందున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను గవర్నర్లు అమలు చేస్తున్నారని సీపీఐ కీలక నేత డి.రాజా తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్డీయే మిత్రపక్షాలు కాని రాష్ట్ర ప్రభుత్వాలున్న దగ్గర గవర్నర్లు కేంద్రానికి అనుకూలంగా పనిచేస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రాష్ట్రాలకున్న అధికారాలను కొల్లగొడుతూ సమాఖ్యస్ఫూర్తికి విఘాతం కలిగించేలా కొందరు గవర్నర్ల ప్రవర్తన ఉంటున్నదనే ఆరోపణలు వస్తుండటం గమనార్హం. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి చెందిన ప్రముఖులు దేశంలోని 23 రాష్ట్రాలకు గవర్నర్లుగా ఉన్నారు.మిగతా రాష్ట్రాల్లో ఆర్మీ రిటైర్డ్ బ్రిగేడియర్లు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు, ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు గవర్నర్లుగా నియమితులయ్యారు. ఎన్డీయే భాగస్వామ్యపక్షాల నుంచి పలురంగాలకు చెందిన అనుభవజ్ఞులున్నప్పటికీ వారిని కాదని, బీజేపీ నేతలనే గవర్నర్లుగా నియమిస్తున్నారు. ఈ క్రమంలోనే తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా పనిచేసిన తమిళిసై సౌందరరాజన్ తెలంగాణ గవర్నర్‌గా నియమితులయ్యారు. గవర్నర్‌గా రాజ్యాంగబద్ధమైన పదవిలో నియమితులయ్యాక పార్టీతో తమ సంబంధాలను చాలామంది వదులుకున్నారు. కానీ, తమిళిసై పనితీరు అలా లేదు. తాను అనుకుంటే ప్రభుత్వమే కూలిపోయేదని, తెలంగాణలో ఏం జరుగుతున్నదో ప్రధాని నరేంద్ర మోదీకి తెలుసునని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం అత్యంత ఖండనీయం.గవర్నర్‌గా నియామకమైన తర్వాత రెండేండ్లు తెలంగాణ ప్రభుత్వంతో సన్నిహితంగా ఉంటూ వచ్చిన తమిళిసై, ఆ తర్వాత తన తీరు మార్చుకున్నారు. స్వతహాగా క్రీడాకారుడైన పాడి కౌశిక్‌రెడ్డిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించాలని రాష్ట్ర మంత్రివర్గం సిఫారసు చేసినప్పటికీ, ఆ విషయమై ఏ నిర్ణయం తీసుకోకుండా కావాలనే కాలయాపన చేశారు. ఆఖరికి ఆమోదించక తప్పలేదు. అసెంబ్లీ ఉభయసభలు, గణతంత్ర దినోత్సవం నాడు గవర్నర్లు చేసే ప్రసంగం ఆ రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించినదై ఉండాలి. 2022 గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్‌తో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరిపింది. కరోనా నేపథ్యంలో సభ నిర్వహించకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ, గవర్నర్ తన సొంత ప్రసంగాన్ని చదివారు. 2021-2022 బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కూడా తెలంగాణ మంత్రిమండలి ఆమోదించిన ప్రసంగంలో లేని కొన్ని పేరాలను తమిళిసై చదివారు. అయినా తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు.గుత్తా సుఖేందర్‌రెడ్డి పదవీకాలం ముగిసిన తర్వాత శాసనమండలికి ప్రొటెం చైర్మన్‌గా ఎంఐఎం ఎమ్మెల్సీ అమీనుల్ జాఫ్రీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు సిఫారసు చేసింది. దాన్ని గవర్నర్ ఆమోదించలేదు. పైగా 'ప్రొటెం చైర్మన్ దేనికండీ, నేరుగా చైర్మన్ ఎన్నిక నిర్వహించవచ్చు కదా?' అన్నారు. ఇలా.. అనేక అంశాల్లో తెలంగాణ ప్రభుత్వాన్ని గవర్నర్ ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి గవర్నర్‌కు స్వాగతం పలకాలనే నిబంధనలేం లేవు. రాష్ట్రానికి ప్రధాని వచ్చినప్పుడు సీఎస్ వెళ్లి స్వాగతం పలికినట్టుగానే, గవర్నర్ ఆయా జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు కలెక్టర్, ఎస్పీలు వెళ్లి స్వాగతించాలి. సర్కారియా, వెంకటచల్లయ్య కమిషన్లు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. గవర్నర్‌కు హెలికాప్టర్ అందుబాటులో ఉండాలని, ఏర్పాటుచేయాలనే నిబంధన కూడా లేదు. కానీ తెలంగాణ గవర్నర్ నిబంధనలకు విరుద్ధంగా తనకు పలు సౌకర్యాలు కోరుతూ, ప్రొటోకాల్ పాటించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం మీద నింద వేయడం అత్యంత ఖండనీయం. రాష్ట్ర ప్రభుత్వం 15 యూనివర్సిటీల్లోని బోధన, బోధనేతర పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును తీసుకువచ్చింది. ఆ బోర్డులో ఒక చైర్మన్, నలుగురు సభ్యులుంటారని తెలిపింది. పదవిరీత్యా ఉన్నత విద్యామండలి చైర్మన్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుకూ చైర్మన్‌గా వ్యవహరిస్తారని స్పష్టంచేసింది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 15 వర్సిటీలను ఈ బోర్డు పరిధిలో చేర్చింది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లు కూడా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నది. గవర్నర్ తమిళిసై తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేశారని తెలంగాణ యూనివర్సిటీ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. ఈ బిల్లుకు ఆమోదం తెలపాలని, లేనిపక్షంలో రాజ్‌భవన్‌ను ముట్టడి చేస్తామని జేఏసీ హెచ్చరించాకే గవర్నర్ మేలుకున్నారు. ఆ తర్వాతే కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు విషయం గురించి ప్రభుత్వాన్ని ఆమె వివరణ కోరారు. నవంబర్ 9న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇతర అధికారులు రాజ్‌భవన్‌కు వెళ్లి మరీ వివరణ ఇచ్చారు. ఇది జరిగి పదిరోజులు కావస్తున్నా గవర్నర్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికైనా గవర్నర్ తమిళిసై తన వైఖరిని మార్చుకోవాలి. గవర్నర్లు రాష్ట్ర శ్రేయస్సు కోసం పనిచేయాలనే విషయాన్ని ఆమె తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది.

# 'అసత్యమే వారి ఇలవేలుపు'




మౌలిక భావుకత, శక్తిమంతమైన శైలి నిండుగా ఉన్న కథానికలు, ఇంకా 'కుసుమబాలె' అనే ఒక నవలిక ద్వారా కన్నడ సాహితీ జగత్తులో దేవనూర మహాదేవ తొలుత ప్రసిద్ధుడయ్యారు. దరిమిలా తన రాజకీయ చిత్తశుద్ధి, నైతిక ధైర్యానికి ఆయన పేరుపొందారు. ప్రభుత్వ ప్రాపకానికి ఎన్నడూ ఆరాటపడలేదు. అన్ని వేళల తాడిత, పీడిత ప్రజల పక్షాన నిలబడడం ద్వారా దేవనూర మహాదేవ అశేష ప్రజల గౌరవాదరాలకు పాత్రుడయ్యారు. భిన్న మతాల మధ్య సామరస్యానికి ఆయన కృషి చేశారు. సమాజంలో అన్ని రంగాలలోనూ బహుళతా వాదం విలసిల్లాలన్న లక్ష్యానికి మహాదేవ నిబద్ధుడు. హలాల్ మాంసంపై నిషేధం విధింప చేయడానికి హిందుత్వ వాదులు ప్రయత్నించినప్పుడు దేవనూర మహాదేవ స్వయంగా మైసూర్ మార్కెట్‌కు వెళ్లి హలాల్ మాంసాన్ని కొనుగోలు చేసి హిందుత్వ శ్రేణులను ధిక్కరించారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌పై తన దృక్పథాన్ని వివరిస్తూ దేవనూర మహాదేవ ఈ ఏడాది జూలైలో కన్నడంలో ఒక చిన్న పుస్తకాన్ని ప్రచురించారు (ఆర్ఎస్ఎస్ : ఆలా మట్టు అగలా) అది వెలువడిన ఒక వారం రోజులకు 'ది న్యూస్ మైన్యూట్' అనే వెబ్‌సైట్ ఇలా పేర్కొంది: 'ఆరెస్సెస్ భావాలు, సిద్ధాంతాలను నిశితంగా అధ్యయనం చేసిన ఈ చిన్న పుస్తకం ఆలోచనావరులను విశేషంగా ఆకట్టుకొంటోంది. ఈ పరిణామంపై కలవరపడిన మిత, మతవాదులు ఆ పుస్తకాన్ని, దాని రచయితను అపఖ్యాతి పాలు చేసేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు.' పాలక బీజేపీ ఎంపీలు, హిందుత్వ రాజకీయాలను సమర్థించే 'మేధావులు' రచయితపై తీవ్రంగా ధ్వజమెత్తారు. మహాదేవను తిట్టిపోశారు. ఆయన పుస్తకాన్ని తీవ్ర ఖండన మండనలకు గురి చేశారు. అయినప్పటికీ ఆ పుస్తకం ప్రతులు అంతకంతకూ వేల సంఖ్యలో అమ్ముడుపోతున్నాయి. కర్ణాటక నలువైపులా మార్మూల ప్రాంతాలలోనూ ఆరెస్సెస్‌పై మహాదేవ విమర్శలు అసంఖ్యాకుల మాటా మంతీలో భాగమయ్యాయి. హిందుత్వ సిద్ధాంతవేత్తల్లో అగ్రగాములు అయిన ఎమ్ఎస్ గోళ్వల్కర్, విడి సావర్కర్ రచనల నుంచి ఉటంకింపులతో దేవనూర మహాదేవ పుస్తకం ప్రధాన పాఠం ప్రారంభమవుతుంది). కుల వ్యవస్థ, దాని సహజసిద్ధ సామాజిక హెచ్చు తగ్గులను హిందూ మత గ్రంథాలు అనుమతించాయనే వాదనతో వాటిని గోళ్వల్కర్ సమర్థిస్తాడు. కుల, జెండర్ అసమానతలను ఆమోదించిన, భారత రాజ్యాంగానికి ప్రతివాదమైన మనుస్మృతిని ఆరాధించాలని సావర్కర్ విజ్ఞప్తి చేస్తాడు. ముఖ్యంగా మహాదేవ ఎంపిక చేసిన సావర్కర్ ఉటంకింపు ప్రభావశీలమైనది: 'మన హిందూ జాతికి వేదాల తరువాత అత్యంత ఆరాధనీయమైనది మనుస్మృతి. పురాతన కాలం నుంచీ అది మన సంస్కృతి-ఆచారాలు, ఆలోచన, ఆచరణ -కి మూలాధారంగా ఉన్నది. మన జాతి ఆధ్యాత్మిక అన్వేషణలను శతాబ్దాలుగా ఏకీకృతం చేస్తున్న గ్రంథమది. నేటికీ కోట్లాది హిందువులు తమ నిత్య జీవితాలలో అనుసరిస్తున్న నియమాలు మనుస్మృతి నిర్దేశించినవే. మనుస్మృతి హిందూ ధర్మశాస్త్రం. అది ప్రాథమిక ధర్మం'. గోళ్వల్కర్ రచనల నుంచి చేసిన మరో ఉటంకింపు మన దేశ సమాఖ్య విధానం 'విషపూరితమైనదని' విమర్శించింది. సమాఖ్య విధానానికి బదులుగా 'ఒక దేశం, ఒక రాష్ట్రం, ఒక చట్ట సభ, ఒక కార్యనిర్వాహక వర్గం' అనే సూత్రం ప్రాతిపదికన యూనిటరీ (ఏక కేంద్రక) రాజకీయ వ్యవస్థను నెలకొల్పుకోవాలని గోళ్వల్కర్ విజ్ఞప్తి చేశాడు.ఆరెస్సెస్ శ్రేణుల్లో ఆలోచనలుగా అంగీకృతమవుతున్న విషయాల మొరటుదనాన్ని మహాదేవ మన దృష్టికి తీసుకువచ్చారు. గోళ్వల్కర్ పుస్తకం 'ఏ బంచ్ ఆఫ్ థాట్స్' సంఘ్ బైబిల్‌గా ప్రఖ్యాతి పొందింది. అయితే మహాదేవ ఏమన్నారో చూడండి: " 'ఆలోచన' లేదా 'చింతన'గా భావించే దేనికోసమైనా ఆ పుస్తకంలో చూడండి. అందులో మీకు అలాంటిదేమీ కన్పించదు". అది కేవలం యాదృచ్ఛిక, ప్రమాదకరమైన విశ్వాసాలను, అవి కూడ గతించిన కాలానికి చెందిన వాటిని ప్రతిపాదిస్తుంది' (ఏ బంచ్ ఆఫ్ థాట్స్‌ను పలుమార్లు చదవిన వాణ్ణి గనుక మహాదేవ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను). భారత రాజ్యాంగాన్ని సమర్థించే, ఔదలదాలిచే వారి దృష్టి కోణం నుంచి మహాదేవ తన పుస్తకాన్ని రాశారు. ఆరెస్సెస్, బీజేపీ నాయకులు ఆ మౌలిక శాసనాన్ని ఎంతగా ప్రశంసిస్తున్నప్పటికీ వాస్తవానికి దాని ప్రాథమిక సూత్రాలయిన బహుళతావాదం, కుల, జెండర్ సమానత్వం, వాక్ స్వాతంత్ర్యం, సమాఖ్య విధానం మొదలైన వాటికి బద్ధ వ్యతిరేకులు. 'భారత రాజ్యాంగానికి ఎంత ఎక్కువగా నష్టం చేస్తే అంత ఎక్కువగా విజయం సాధించినట్టుగా సంఘీయులు సంతృప్తి పొందుతారని' ఆయన వ్యాఖ్యానించారు. మహాదేవ ఇంకా ఇలా అన్నారు: 'రాజ్యాంగాన్ని నాశనం చేసేందుకు ఆరెస్సెస్, దాని అనుబంధ సంస్థలు చెప్పలేని చర్యలకు పాల్పడుతున్నాయి. రాజ్యాంగానికి గట్టి పునాది, కేంద్రం, రాష్ట్రాలను కలిపి ఉంచుతున్న సమాఖ్య విధానాన్ని ధ్వంసం చేసేందుకు సంఘీయులు ఒక ఎడతెగని యుద్ధాన్ని చేస్తున్నారు'. ఆయన ఇంకా చాలా కఠినంగా వ్యాఖ్యానించారు: '2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ గోళ్వల్కర్‌కు గురుదక్షిణగా సమాఖ్య విధానాన్ని భూస్థాపితం చేస్తోంది'. సంఘీయులు సత్యాన్ని గౌరవించరు. చారిత్రక రికార్డులను వక్రీకరిస్తారని దేవనూర మహాదేవ విమర్శించారు నకిలీ వార్తలను ప్రచారంలో పెట్టడంలో హిందూత్వ వాదులు ఘనాపాటీలని ఆయన దుయ్యబట్టారు. 'అసత్యం వారి కుటుంబ దేవత' అని మహాదేవ వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం వెలువరిస్తున్న పాఠ్యగ్రంథాలలో ప్రచారం చేస్తున్న పలు అసత్యాలను ఆయన నిశితంగా విశ్లేషించారు. ఆ అసత్యాలు బాలల మనసులను విషపూరితం చేస్తున్నాయని, హిందువులు కాని భారతీయుల పట్ల విద్వేషాన్ని పెంచుతున్నాయని మహాదేవ పేర్కొన్నారు. ఆరెస్సెస్ యేతర రాజకీయ శక్తులు కూడా మన ప్రజాస్వామ్యం పతనమవడానికి ఎంతైనా దోహదం చేస్తున్నాయని మహాదేవ అంగీకరించారు. ఇందుకు ఆయన్ని అభినందించి తీరాలి. 'భారతదేశ రాజకీయ పక్షాలను గమనిస్తే మీకు వాటిలో మూడు లక్షణాలు కనిపిస్తాయని' ఆయన పేర్కొన్నారు. అవి: '(1) ఒక వ్యక్తి నాయకత్వంలోని రాజకీయ పార్టీబీ (2) కుటుంబ నియంత్రణలో ఉన్న పార్టీబీ (3) రాజ్యాంగ వ్యతిరేక సంస్థ నేతృత్వంలో ఉన్న పార్టీ . ఈ మూడు లక్షణాలూ ప్రజాస్వామ్యానికి నష్టదాయకమైనవే.' ఆరెస్సెస్ ప్రచారక్ నరేంద్ర మోదీ కేంద్రంలో అధికారానికి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు- విదేశాల్లోని బ్యాంకుల్లో ఉన్న భారతీయుల నల్లధనాన్ని వెనక్కి తీసుకురావడం, రైతుల ఆదాయాలను ఐదేళ్లలో రెట్టింపు చేయడం, ఏటా కోటి ఉద్యోగాలు సృష్టించడం- గురించి కూడా మహాదేవ ప్రస్తావించాడు. ఈ హామీలలో ఏ ఒక్క దానినీ మోదీ ప్రభుత్వం నెరవేర్చలేదు. పైగా ఆదాయాల్లో అసమానతలు పెరిగిపోయాయి. సంపదల్లో వ్యత్యాసాలు పెరిగిపోతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన ప్రధాన లబ్ధిదారులు గౌతమ్ అదానీ, ముఖేశ్ అంబానీ తదితరులు మాత్రమే. (ప్రస్తావిత ఇద్దరు పారిశ్రామికవేత్తలూ యాదృచ్ఛికంగా మోదీ సొంత రాష్ట్రం వారే). ఆరెస్సెస్, బీజేపీ ఆర్థిక సిద్ధాంతాలను విమర్శించడం కంటే వాటి భావజాల విశ్లేషణకే మహాదేవ అధిక ప్రాధాన్యమిచ్చారు. సంఘ్ స్వతస్సిద్ధ నిరంకుశ తత్వాన్ని, కులతత్వాన్ని, దాని మెజారిటీ వాద ధోరణులను ఆయన నిశితంగా స్పష్టం చేశారు. ఇటీవల ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ ఆహ్వానంపై న్యూఢిల్లీలోని కులీన ముస్లింలు కొందరు ఆయనతో సమావేశమయ్యారు. అనంతరం వారు మార్పులకు సంఘ్ సానుకూలమే అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ ముస్లిం పెద్దలు తప్పనిసరిగా మహాదేవ పుస్తకాన్ని చదవాలి. అలాగే ఏ మతానికి చెందినప్పటికీ ఆలోచనాపరుడైన ప్రతి భారతీయుడూ ఆ పుస్తకాన్ని చదివితీరాలి. హిందూత్వ సైద్ధాంతిక పుస్తకాలను ఆయన క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. కర్ణాటకలో సంఘ్ కార్యకలాపాలను ఆయన ప్రత్యక్షంగా చూశారు. బ్యూరాక్రసీ, న్యాయ వ్యవస్థ, పోలీసు విభాగాల్లోకి చొరబడడం ద్వారా, ఇంకా మతపరమైన ప్రదేశాలలో వివాదాలు రెచ్చగొట్టడం ఇత్యాది చర్యలతోనూ తమ ఉనికిని, ప్రాబల్యాన్ని విస్తరించుకునేందుకు ఆరెస్సెస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్‌లు నిరంతరం చేస్తున్న ప్రయత్నాల గురించి కూడా ఆయనకు బాగా తెలుసు.కర్ణాటకలో సంఘ్ అంతిమ విజయాన్ని సాధిస్తే కన్నడ సమాజ సమున్నత బహుళత్వ, మానవతా సంప్రదాయాలు, ఉత్కృష్ట సాహిత్య, మేధా సంస్కృతి, ప్రజా జీవితంలో వివేచన, సభ్య మర్యాదలు పూర్తిగా మంటగలిసిపోయే సంభావ్యత మహాదేవను ఎంతైనా కలవరపెడుతోంది. కనుకనే భారత గణతంత్ర రాజ్య సమున్నత సంప్రదాయాలను పునరుద్ధరించేందుకు, మిత, మతవాదుల విధ్వంసాల నుంచి రిపబ్లిక్‌ను కాపాడేందుకు ఆరెస్సెస్, బీజేపీలను వ్యతిరేకించేవారందరూ సమైక్యమవ్వాలని, సమష్టి కార్యాచరణకు పూనుకోవాలని మహాదేవ విజ్ఞప్తి చేశారు. ఆయన ఇలా రాశారు: 'ఇప్పటికైనా ప్రగతిశీల బృందాలు, సంస్థలు, పార్టీలు వేటికవే ఉండడం కాకుండా సమైక్యమై ఒక నదిలా ముందుకు సాగాలి. ఇది సాధ్యం కావాలంటే ముందు తమ స్వీయ ఆధిక్యతా ధోరణులు, అహాలను విడనాడాలి. ఒక లక్ష్య సాధనకు అనేకానేక మార్గాలు ఉంటాయనే సత్యాన్ని వినయపూర్వకంగా అంగీకరించాలి. నాయకత్వ వివాదాలకు స్వస్తి చెప్పాలి. తామే నాయకత్వం వహించాలన్న వైఖరిని విడనాడాలి. సమాఖ్య విధానాన్ని, భారత రాజ్యాంగాన్ని, భారతీయ నాగరికతలోని వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు సమైక్యమవ్వాలి. పౌరులు, సామాజిక సముదాయాలు పాల్గొని, సకల అంతరాలను అధిగమించే సహనశీల సంస్కృతిని పెంపొందించే భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకునేందుకు కలసికట్టుగా కృషి చేయాలి'.

# పిల్లలకు పప్పుబెల్లాలు

ఒకప్పుడు గ్రామాల్లో వీధిబడి ఓ విడదీయలేని భాగం. వీధిబడిలో అక్షరాలు దిద్దుకుని అసాధారణ ప్రతిభ కనబరిచిన వారు చరిత్రలో చాలామందే కనిపిస్తారు. సాధారణంగా వీధిబడి అంటే ఏకోపాధ్యాయ పాఠశాల. ఒక్క అయ్యవారే (ఉపాధ్యాయుడు) ఆయనకు సాధ్యమైనన్ని తరగతులకు అన్ని అంశాల పాఠాలు బోధించేవారు. పాఠాలకు తోడు క్రమశిక్షణకు మారుపేరాయన. అందుకే చాలామందికి చదువు బాగా వంటబట్టేది.ఒకప్పుడు బడి పంతుళ్ల ఆదాయం అంతంత మాత్రంగా ఉండేది. ఈ నేపథ్యంలో దసరానాడు అయ్యవారు వెం టరాగా ఊరిలో దక్షిణల కోసం ఇంటింటికివెళ్లేవారు. పిల్లలచేత పాటలు పాడి స్తూ తన దగ్గర చదువుకునే పిల్లల ఇండ్ల కు వెళ్లి దక్షిణ అడిగేవారు అయ్యవార్లు. అలా వారికి పండుగ భత్యం ముట్టేది. పాటలు ముందుగా విఘ్నేశ్వరుడి పాట తో ప్రారంభమయ్యేవి.శ్రీగణాధీశాయ శివకుమారాయ/ నాగముఖ తొండాయ నాగభూషాయ/ లోకజన వంద్యాయ లోలనేత్రాయ/ శ్రీకంఠ తనయాయ సృష్టికర్తాయ/ బాగుగా విద్యలకు ప్రోదిగా దేవ/ జయా విజయీభవ దిగ్విజయీభవ%ొా% అంటూ పిల్లలు ఆలపించేవాళ్లు. అలా వినాయకుడిని వేడుకున్న తర్వాత తమ రాక కారణాన్ని వివరిస్తూ మరో పాట అందుకునేవాళ్లు.శ్రీరస్తు మీకెల్ల దిగ్విజయమస్తు/ఆయురభ్యుదయోస్తు ఐశ్వర్యమస్తు/ బహుమానములనిచ్చి పంపండి వేగ-అయ్యవారికి చాలు పది వరహాలు/ పిల్లవాండ్లకు చాలు పప్పుబెల్లాలు-బాలకుల దీవెనలు బ్రహ్మ దీవెనలు/ జయా విజయీభవ దిగ్విజయీభవ తాము వెళ్లిన ఇంటివాళ్లకు అన్నిట్లో శుభం చేకూరాల ని, అన్ని పనుల్లో విజయం కలగాలని పిల్లలు దీవించేవాళ్లు. వారు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యంతో తులతూగాలని కోరుకునేవాళ్లు. తాము వచ్చింది దసరా 'బహుమానము'ల కోసమని, వాటిని ఇచ్చి తమను వేగంగా పంపించాలని కో రేవాళ్లు. ఇక బహుమతులంటే వేల రూ పాయల ధనమో, ఇంకేటో కాదని చెప్తూ 'అయ్యవారికి పది వరహాలు' ఇవ్వాలని, తమకు పప్పుబెల్లాలు మాత్రం చాలనేవాళ్లు.'బాలవాక్కు బ్రహ్మవాక్కు' కదా! పిల్లలంతా 'బాలకుల దీవెనలు బ్రహ్మదీవెనలు' అని జన వ్యవహారాన్నీ తమ నోట పలికేవారు.

పావలా బేడయితే

వెళ్లిన ఇంటివారికి మంచి జరగాలని దీవించిన తర్వాత పిల్లలను ఉత్తచేతులతో పంపడానికి ఎవ్వరికీ మనసొప్ప దు. అయితే పెద్దమొత్తంలో అడగలేదని ఏ పావలానో, అర్ధ రూపాయో అయితే అయ్యవారికి అవమానం. కాబట్టి తమ కు విద్యాబుద్ధులు చెప్పి, మంచి జీవితానికి బాటలు వేసే గురువును తగిన రీతిలో గౌరవించాలని చెబుతూ మరోపాట అందుకునేవారు.

పావలా బేడయితే పట్టేది లేదు-అర్ధ రూపాయయితే అంటేది లేదుమూడు పావలాలయితే ముట్టేది లేదు-ఒక్క రూపాయకు విలువనే లేదుపది రూపాయల కట్నంబు మాకు-పరగ చెల్లించండి పోయెదము మేముజయా విజయీభవ దిగ్విజయీ భవ పావలానో, రూపాయో కాకుండా ఏడాదికి ఒకసారి వచ్చారు కాబట్టి, కనీ సం పది రూపాయలైనా గురుదక్షిణ సమర్పించండి అని అడిగేవాళ్లు. అన్ని ఇండ్లూ తిరిగాక విజయ దశమి రోజున ఉపాధ్యాయుడు పిల్లలందరినీ కూర్చోబెట్టి వారికి దేవుడికి నివేదించిన 'పప్పుబెల్లాలు' ప్రసాదంగా పంచిపెట్టేవారు.

## విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయటమే లక్ష్యం: రోటరీ అధ్యక్షులు డాక్టర్ ఐ. బాబూరావు




చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయటమే రోటరీ యువజన వారోత్సవాల లక్ష్యమని,రోటరీ అధ్యక్షులు డాక్టర్ ఐ. బాబూరావు అన్నారు. చీరాల రోటరీ క్లబ్ లో రోటరీ యువజన వారోత్సవాలలో భాగంగా, ఆదివారం నిర్వహించిన డ్రాయింగ్ పోటీలకు విశేష స్పందన లభించింది. జూనియర్స్ విభాగంలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని ఎస్ భార్గవి, నంద విజయ్ కిషోర్ లు, సీనియర్ విభాగంలో ఏ కె అండ్ కె స్కూల్ విద్యార్థి రేవంత్ కుమార్ రెడ్డి, సందీప్ స్కూల్ విద్యార్థిని ఏ. భావన లు విజేతలుగా నిలిచి బహుమతులు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు డాక్టర్ ఐ. బాబూరావు, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణి, న్యూ జనరేషన్స్ ప్రోగ్రాం చైర్మన్ వలివేటి మురళీకృష్ణ, లలిత కుమారి, నళిని, సిహెచ్ కృష్ణమూర్తి, హేమంత్ కుమార్ జి రాఘవరావు, రోటరీ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయానికి కృషి, పట్టుదల, క్రమశిక్షణ సోపానాలు: కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ జీ.ఆర్.పి. గాయత్రి




చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : విజయానికి కృషి, పట్టుదల, క్రమశిక్షణ సోపానాలని, విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టాలని, కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ జీ.ఆర్.పి.గాయత్రి అన్నారు. కెనరా బ్యాంక్ 117వ వ్యవస్థాపకదినోత్సవం సందర్భంగా, శనివారం ఆంధ్రరత్న ఉన్నత పాఠశాలలో, విద్యలో ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు కెనరా విద్యా జ్యోతి స్కీమ్ కింద, నగదు బహుమతులను అందించారు. సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో, కెనరా బ్యాంకు చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు పేర్కొన్నారు. విద్యార్థినులకు కెనరాబ్యాంక్ విద్యాజ్యోతి పథకం కింద, స్కాలర్‌షిప్‌లను, మేనేజర్ ల చేతుల మీదుగా అందజేశారు. మొత్తం 5మంది విద్యార్థినిలకు నగదు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో మేనేజర్ లు ఎస్.ఆర్.కె ప్రసాద్, ఏ.ఈశ్వర ఫణి శ్రీనివాస్ లు, స్టాఫ్ గుప్త, రాజేంద్రప్రసాద్ ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుమారదేవంలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్




తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో గొరిజాల శ్రీనివాస్, గొరిజాల సురేష్ అద్వర్యం లో రామాలయం దగ్గర మెగా వైద్య శిబిరం జరిగింది. రాజమహేంద్రవరం లో గల శ్రీ మహావీర్ హాస్పిటల్స్ డాక్టర్ శ్రీయండూరి రామకృష్ణ (యం.బి.బి.ఎస్ ,యం.డి జనరల్ మెడిసిన్) మరియూ సిబ్బంది మెడికల్ క్యాంప్ లో పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన మందులు ఉచితంగా ఇచ్చారు,డాక్టర్ మాట్లాడుతూ కుమారదేవం గ్రామంలో గొరిజాల సురేష్ నన్ను కలసి మా గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరారు నేను వెంటనే స్పందించి పేదలకు వైద్యం అందించాలని ఇక్కడ క్యాంప్ ఏర్పాటు చేసి సుమారు రెండు వందల మంది కి మందులు పంపిణీ చేసాము అన్నారు, రాజమండ్రి మా హాస్పిటల్ నందు ప్రతీ నెలా నాలుగవ బుధవారం ఉచిత ఓ.పి.చూడబడును అన్నారు.

## అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కు



బాపట్ల జిల్లా ప్రజా పాలన నవంబర్.20: బాపట్ల పట్టణంలో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణం లో పూడిక మట్టితో సిమెంట్,కంకరు కలిపి రహదారులు వేస్తున్నారు. రాజీవ్ గాంధీ కాలనీలో పూడిక మట్టితో రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్ ప్రతి వార్డు,గ్రామ సచివాలయం కు 20 లక్షలు నిధులు కేటాయించిన ప్రభుత్వం. నాసిరకం ఇసుకతో నాణ్యత లేని రహదారులు నిర్మాణం ప్రభుత్వ సొమ్ము.కాంట్రాక్టర్ల పాలు.ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి రహదారుల నిర్మాణం పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పాటించి నాణ్యత గల రహదారులు నిర్మాణం చేపట్టేలా చూడాలి.

# చంద్రబాబుకే కాదు తెలుగుదేశానికే ఇవి ఆఖరి ఎన్నికలు: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలనతో ప్రజల మన్ననలు పొందుతుంటే, జగన్ పట్ల ప్రజల ఆదరణ చూడలేక తనకు, తన కుమారునికి భవిష్యత్ ఉండదేమో అని ఆందోళన చెందుతూ మతి భ్రమించి ఫ్రాస్ట్రేషన్ తో అటు ప్రజల మీద, ఇటు గౌరవ ముఖ్యమంత్రి మీద, మంత్రుల మీద అప్రజాస్వామికంగా ఆగ్రహం వ్యక్తం చేస్తు చంద్రబాబు దుర్భాషలాడుతున్నారని, చంద్రబాబు ఇవే నాకు చివరి ఎన్నికలు అని చెప్పడం జగన్ ను ఎదుర్కోవడం తనకు సాధ్యం కాదని ఒప్పుకోవడమే అని, చంద్రబాబుకే కాదు తెలుగుదేశం పార్టీకే ఇవి చివరి ఎన్నికలు అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్ అన్నారు, కర్నూలు పర్యటనలో చంద్రబాబు ప్రభుత్వం మీద ప్రజల మీద చేసిన వ్యాఖ్యలను ఈరోజు జగ్గంపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన ఖండించారు. ప్రజలను అయోమయంలోకి నెట్టాలని బాదుడే బాదుడే అనే కార్యక్రమం చంద్రబాబు పెడితే ప్రజలు తిరగబడ్డారని ఆ కార్యక్రమం హట్టర్ ఫ్లాప్ అయిందని చంద్రబాబు చేయించుకున్న సర్వేలో తేలిందన్నారు.కోట్ల కుటుంబాలు సంక్షేమ పథకాలతో లబ్ధిపొంది,30 లక్షల 25 వేల మంది ఇళ్ళ స్థలాలు పొంది ఇంటి యజమానులు అయి,ప్రజలు ఆనందంగా ఉన్నారని, స్వాతంత్రం వచ్చి ఇన్నాళ్లు అయినా ఎప్పుడు పేదల కోసం ఎంత సొమ్మును, అవినీతి లేకుండా వారి బ్యాంక్ ఖాతాలకు నేరుగా వేసిన ముఖ్యమంత్రి జగన్ తప్ప మరొకరు లేరని రఘురామ్ అన్నారు. తాట తీస్తాం, తోలుతీస్తాం అని మాట్లాడడం బట్టలు ఊడదీస్తామని అనడం తన 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హొదాను తానే అవమనపరచుకోవడమే అన్నారు. ప్రజాస్వామ్యంలో ఈవిధమైన మాటలు సరికాదన్నారు, ప్రధాన ప్రతిపక్షంగా ఎవరికైనా అన్యాయం జరిగితే, పథకాలు అందకపోతే అవి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు మేలు చేయాలి గాని, ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని ఇలా తిట్టడం ఆయన మానసిక స్థితి బాగోలేదని చెప్పకనే చెప్పుతున్నట్లు అయ్యిందన్నారు. చంద్రబాబు కి పొత్తులు దొరకవేమో అనే భయం పట్టుకుందని, పొత్తులు లేకుండా గెలవడం ఆయనకు సాధ్యం కాదన్నారు. పవన్, చంద్రబాబు సహవాసం ఎవరి వల్ల ఎవరు చెడుపోతున్నారో కానీ తాట తీయడం, తోలుతీయడం, చెప్పు తీయడం నేర్చుకున్నారని, ప్రజలు మాత్రం జగన్ కు ఓటు వేసి వారిద్దరి గుభా గుయ్యి మనేలా కొట్టడం మాత్రం కాయమన్నారు. అమరావతి మూడు రాజధానుల్లో ఒకటని, మరో రెండు ప్రాంతాలు రాజధానులుగా పెట్టి అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తుంటే వాళ్ళ వారి ప్రయోజనాల కోసం చంద్రబాబు అమరావతి డ్రామా అడుతున్నాడని, ప్రజలు చంద్రబాబు అందరివాడు కాదు కొందరివాడు అనుకుంటున్నారని, అమరావతి ప్రజలు 2019లో బాబుకు బుద్ధిచెప్పినా అర్థం కాలేదని, బాబు ఆ కొందరికి మేలు చేసాడు కాబట్టే అమరావతిలో కూడా ఓడించారన్నారు, బాబు ఎన్ని కుట్రలు ఆడినా, నాటకాలు ప్రదర్శించిన 2024లో 175 కి 175 సీట్లు కొట్టి బాబు కి తెలుగు దేశానికి చరమగీతం పడడం కాయమన్నారు. ఈ ప్రెస్ మీట్లో జ్యోతుల రామస్వామి, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఉపసర్పంచ్ బండారు రాజా, జె. కొత్తూరు సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు,ఒంటిపల్లి రామన్న దొర, చెరుకూరి జయరాజు, నీలపల్లి అప్పారావు, పెద్దాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా వాసవీ క్లబ్స్ రికాన్ వేడుకలు



చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్క సభ్యులు, అంకితభావంతో పాల్గొనడం హర్షణీయమని, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటూ, సామాజిక సేవాతత్పరత ఉన్న వారిగా క్లబ్ సభ్యులు గుర్తింపు తెచ్చుకోవడం ఆనందంగా ఉందని, వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ కె.సుదర్శనం అన్నారు. చీరాలలోని జీరో డిగ్రీస్ రోబో రెస్టారెంట్ నందు, వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా వి 205ఏ , రీజియన్ 9, శ్రీరామ్ కృష్ణకాంత్ రికాన్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక లకు ముఖ్యఅతిథిగా, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ కూనల వెంకట సుదర్శనం, ప్రత్యేక ఆహ్వానితులుగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నంబూరు వెంకట పద్మజ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వి.బి.వి. సత్యనారాయణ, జిల్లా పరిశీలకులుగా అచ్యుత శ్రీనివాసరావు లు హాజరయ్యారు. గౌరవ అతిధులుగా కొంజేటి రఘు, తమ్మన పవన్ కుమార్, మువ్వల వెంకటరమణారావు, గుగ్గి లం లలిత కుమారి, కొంజేటి రఘునాథ్ తదితరులు పాల్గొని,వాసవీ క్లబ్ ల సభ్యులందరిలో నూతనోత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ కె.సుదర్శనం మాట్లా డుతూ, రీజియన్ పరిధిలో, వాసవీ క్లబ్ ల సేవాకార్యక్రమాలు, స్ఫూర్తిదాయకంగా జరిగాయన్నారు. సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్క సభ్యులు, అంకితభావంతో పాల్గొనడం హర్షణీయమన్నారు. రీజియన్ లోని క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లకు, సంవత్సర పదవీ కాలంలో, వారు చేసిన సామాజిక సేవా కార్యక్రమాల ను అభినందిస్తూ, వారిని సన్మానించి, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా వి 205ఏ, రీజియన్ 9 పరిధిలోని క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 106వ జయంతి వేడుకలు, చీరాల కాంగ్రెస్ పార్టీ నేత దేవరపల్లి రంగారావు ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. ముక్కోణపు పార్క్ కూడలిలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కేక్ ను కట్ చేసి, అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నేత దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ, దేశ ప్రగతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కేంద్రంలో బీజేపీ, రాష్ట్రం లో వైసీపీ పార్టీలు, ప్రజలమీద మోయలేని భారాన్నిమోపి దేశాన్ని, రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి, రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు, ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దేశంలో ప్రజల స్థితిగతులు తెలిసికొనేందుకు, రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర కొనసాగిస్తూ, పార్టీని బలోపేతం చేస్తూ, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని, తీసుకు వచ్చేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో, కాంగ్రెస్‌పార్టీని పటిష్టపరిచేందుకు,మాజీ కేంద్రమంత్రి జె.డి.శీలం నాయకత్వంలో, పార్లమెంట్ అధ్యక్షులు గంటా అంజిబాబు సారథ్యంలో, పార్టీని బలోపేతం చేసేందుకు, అంకితభావంతో కృషి చేస్తానని, దేవరపల్లి రంగారావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత దేవరపల్లి రంగారావు, పార్టీ సీనియర్‌నాయకులు అలీమ్‌బాయ్, మక్కెన మణిబాబు, కర్రెద్దుల సురేష్, షేక్ జిలానీ, దేవరపల్లి అర విందే, పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష



పల్నాడు జిల్లా .చిలకలూరిపేట. నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి )చిలకలూరిపేట.. పట్టణంలోని ప్రజా వైద్యశాల పాలి క్లినిక్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ పాత్రికేయ సమావేశంలో చిలకలూరిపేట నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదాసు పృధ్వీరాజ్ సాయి మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ . కృష్ణయ్య కరెన్సీ నోట్ల మీద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని ఈ విషయంపై కృష్ణయ్య పార్లమెంటులో కూడా తన గళం విప్పి పోరాడుతానని ఆయన తెలియజేశారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు చిలకలూరిపేట నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అనగా 21..11..2022 ఉదయం 11 గంటలకు చిలకలూరిపేట తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా సంఘాలు , కుల సంఘాలు , రాజకీయ పార్టీలు అందరూ ఆహ్వానితులే అని నియోజకవర్గ అధ్యక్షులు పృధ్వీరాజ్ తెలిపారు చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ ప్రధాన సలహాదారులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, బీసీ నాయకులు తన్నీరు వీరాంజనేయులు, బత్తుల శ్రీనివాసరావు, కార్మిక విభాగం నాయకులు పిట్టల అంజి బాబు తదితరులు పాల్గొన్నారు...

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలి

### నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 20 (ప్రజా పాలన ప్రతినిధి.):నరసరావుపేట మండలం గురవాయిపాలెం గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది.గురవాయిపాలెం గ్రామంలో నిర్వహించిన పడిపూజకు అయ్యప్ప స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు.స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు,గ్రామ నాయకులు ఆలపాటి శ్రీనివాస్ రావు, సంఘం డైరీ మాజీ డైరెక్టర్ మక్కెన ఆంజనేయులు,కొల్లి బ్రహ్మయ్య,అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో గాయపడిన వ్యక్తికి సహాయం



గుడివాడ ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 20 :చేసి ప్రతి ఒక్కరు మానవత్వం చాటుకోవాలని గుడివాడ వన్ టౌన్ మరియు టూ టౌన్ సి ఐ లు గోవిందరాజులు, తులసీదర్ లు సూచించారు.గుడివాడ సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గుడ్ సమరిటన్ రక్షణ మరియు ప్రోత్సాహకాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఆంజనేయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి సహాయం చేసి మానవత్వం చాటుకున్న పలువురినీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాల పట్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని సి ఐ లు గోవిందరాజులు, తులసీదర్ లు సూచించారు. ఈ కార్యక్రమంలో %ంఐ% నాగరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం –పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్య క్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారుఅనం త రం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వ హిం చి న వ్యాసరచన, వకృత్వ ,క్విజ్, చిత్ర లేఖనము పోటీ లలో విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను –బహుమతులను అందజేశారుఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ పుస్తక పఠనంతోనే ప్రతి ఒక్కరిలో మేధాశక్తి పెంపొందుతుందని ,పుస్తక పఠనం ద్వారానే పరిపూర్ణ వ్యక్తిత్వం అలవడుతుందని తెలిపారు ప్ర స్తుత రోజుల్లో యువత సెల్ ఫోన్ ,టీవీ, సినిమాలు ఇంటర్నెట్ లకు బానిసలై పెడదోవ పడుతున్నారని మంచి పనులకు మాత్రమే వాటిని వినియోగించుకో వాలని సూచించారు , ముఖ్యంగా విద్యార్థులు పఠన శక్తి పెంపొందించుకోవాలని చెప్పారు , గ్రంథాలయ వ్య వస్థను ఆధునికరించే క్రమంలో భాగంగా డిజిటల్ వి ధానాన్ని తీసుకువచ్చారని , గ్రంథాలయ వ్యవస్థ పరి రక్షణకు రాష్ట్రంలో డిజిటల్ గ్రంథాలయాలు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు ,గ్రంథాలయాల వలన విజ్ఞానం తో పాటు ప్రముఖుల జీవిత చరిత్రలను తెలుసుకో వ చ్చన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు ,గ్రంథాలయ అధి కారులు పాల్గొన్నారు.


## మారేళ్ళ వారి సేవ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం: ప్ర భుత్వవిప్ సామినేని ఉదయభాను





జగ్గయ్యపేట నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి:పట్ట ణం స్థానిక గెంటేల శకుంతలమ్మ కళాశాల ప్రాంగణం లో ఏర్పాటు చేసిన శ్రీ మారెళ్ళ అమ్మిరెడ్డి సత్యనా రా యణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పుల్లా రెడ్డి సారధ్యంలో శంకర నేత్రాలయం గుంటూరు వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నియోజకవర్గ శాసనసభ స భ్యులు ఉదయభాను పాల్గొన్నారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సమాజ సేవ చేయాలన్న మంచి ఆలోచనతో జగ్గయ్యపేట నియోజకవర్గంలో 15 సంవత్సరాల నుండి ఈ మారేళ్ళ అమ్మిరెడ్డి సత్య నారాయణరెడ్డి గార్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా పుల్లా రెడ్డి వారి కుటుంబ సభ్యులు చేస్తున్న సేవలు అమో ఘమని కొనియాడారు,ఇప్పటి వరకు సుమారు 6వేల మందికి ఆపరేషన్ చేసి వారికి కంటి చూపును ప్రసా దించారు అని అన్నారు,అదేవిధంగా కంటి సమస్య లతో బాధపడుతున్న ప్రజలు సరైన చికిత్సలు చే యించుకోవాలన్నారు,కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ ఆదిశంకరులు చార్యులు వారిచే స్థాపించబడిన ఈ ట్రస్ట్ లో అనుభవజ్ఞులైన డాక్టర్ల ఉన్నారని తెలిపా రు,కావున అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆపరేషన్ అవసరమైన వారికి ఇ క్కడ నుండి గుంటూరు వెళ్లడానికి ఉచితంగా బస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా భోజ న సౌకర్యాన్ని కూడా కల్పించి వారికి ఉచితంగా ఆప రేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు అం దుబాటులో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు

## మీర్జాపురం జడ్పీహెచ్ స్కూల్ ఎస్సీ, ఎస్టి బాలికలకు కెనరా బ్యాంకు వితరణ



నూజివీడు నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలోని జడ్పీహెచ్ స్కూల్లో విద్యలో రాణిస్తున్న పేద ఎస్సీ, ఎస్టీలకు చెందిన బాలికలకు మర్రిబంధం గ్రామంలోని కెనరా బ్యాంక్ శాఖ ఆద్వర్యంలో ఆర్థిక సహాయం అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎల్ పుష్పలత తెలిపారు. ఈ కార్యక్రమానికి మర్రిబంధం కెనరా బ్యాంక్ శాఖ మేనేజర్ సిహెచ్ రాధ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కెనరా బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆరు నుండి పదవ తరగతి చదువుతూ విద్యలో రాణిస్తున్న పేద ఎస్సీ, ఎస్టీలకు చెందిన బాలికలకు రూ. 2500లు నుండి రూ. 5000 లు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. 6, 7 తరగతుల నుండి ఒక్కొక్కరికి రూ. 2500లు చొప్పున, 8, 9, 10 తరగతుల నుండి ఒక్కొక్కరికి రూ. 5000 రూపాయలు చొప్పున ఐదుగురు బాలికలకు బ్యాంక్ మేనేజర్ రాధ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాధ మాట్లాడుతూ కెనరా బ్యాంకు నందు ప్రతి విద్యార్థి డబ్బులు దాచుకోవచ్చని, అలా దాచిన నగదు భవిష్యత్తులో ఉన్నత విద్య చదువులకు ఉపయోగపడుతుందన్నారు. కెనరా బ్యాంకు గొప్ప సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిందని ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థానాన్ని పొందాలని ఆమె తెలియజేశారు. అనంతరం బ్యాంకు మేనేజర్, ఆఫీసర్లను పాఠశాల తరఫునుంచి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఆఫీసర్ ఆర్ వివేక్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ జి నరసింహారావు, ఉపాధ్యాయులు రామాచారి, చంద్రశేఖర్, శ్రీదేవి, స్వప్న, పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించిన సీఐ కే.సతీష్



నందిగామ నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో డివిఆర్ కాలనీ నందు ప్రజలకు ప్రభుత్వం ప్ర భుత్వ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉ ద్దే శంతో పట్టణ సీఐ కే సతీష్ ఒక అవగాహనాస ద స్సును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూయువత గుట్కా మరియు ఇ తర చెడు అలవాట్లకు కాలనీవాసులు దూరంగా ఉం డాలని యువత మంచి నడవడికతో మంచి మార్గం లో ప్రయాణించాలనిఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉ ండాలని అన్నారుమహిళలు కూడా దిశ చట్టం పై అ వగాహన పెంచుకోవాలని ప్రతి ఒక్క మహిళ తమ మొబైల్ లో దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని మహిళ లకు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కా లనీవాసులు మాట్లాడుతూసీఐ సతీష్ మా కాలనీలో అవగాహన సదస్సు పెట్టడం వల్ల ఎన్నో తెలియని వి షయాలు కూడా తెలుసుకున్నామని ఇలాంటి సద స్సులు పెట్టడం వల్ల మాకు కూడా చట్టాలపై చాలా అ వగాహన అవుతుందని సీఐ కు కాలనీవాసులు కృత జ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ పోలీసు సిబ్బంది మహిళా పోలీసు లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి మళ్లించి దళితులకు ద్రోహం చేసిన జగన్



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాదయాత్ర గోకవరం మండలంలో మూడో రోజు గుమ్మల దొడ్డిలో ప్రారంభమై అచ్యుతాపురం, గాదెలపాలెం, ఇట్టికాయలపల్లి, వెంకటనగరం మీదుగా గోపాలపురం చేరుకుని రాత్రి బస చేశారు.ఈ పాదయాత్రలో రాష్ట్ర టిడిపి ఉ పాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పాల్గొని సంఘీభావం తెలియజేశారుఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత పాదయాత్రకు అపూర్వ స్పందన ద్వారా రుజువైందని తెలియజేశారు.నమ్మి ఓట్లేసిన దళితులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో ఇచ్చిన ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వ్యక్తిగత రుణాలు ఎత్తివేసి ఎన్.ఎస్.ఎఫ్.డి సి ల్యాండ్ పర్చేజ్ మొదలగు సుమారు 27 స్కీములను రద్దు చేసిన ప్రభుత్వం ఎన్నికల హామీలు దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తానని మోసం చేసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి మళ్లించి దళితులకు మోసం చేసి దళితులపై రాష్ట్రంలో అధికార పార్టీ వారు దాడులు చేసి దళిత ద్రోహిగా ఈ ముఖ్యమంత్రి మిగిలిపోయాడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మంగ రౌతు రామకృష్ణ, కన్నబాబు,పాలూరి బోస్ బాబు,అడబాల వెంకటేశ్వరరావు,కోర్పు సాయి తేజ,చదరం చంటిబాబు,మారిశెట్టి భద్రం,ఉంగరాల రాము, నీలం శ్రీను,అనుకూల శ్రీకాంత్,ఈది అశోక్, గునిపే భరత్,ఉ ంగరాల గణేష్,గుండా శివప్రసాద్, ఎస్ బాబు,పోసిన ప్రసాద్, మోపర్తి కృష్ణ,కోట పెద్ద సూరిబాబు సత్యవతి,పిల్ల అర్జున్ సారధి,బొట్ట రామకృష్ణ,ఆకుల కాశీ, కోలా మల్లికార్జునరావు, బదిరెడ్డి బాబి,గల్లా రాంబాబు,గల్లా కృష్ణ, సర్వసిద్ధి లక్ష్మణరావు, పైడిపాల సూరిబాబు,కోన శివ నాయుడు,రేఖ బుల్లి రాజు,కాళ్ల దొంగబాబు, కుంచె రామకృష్ణ,అడబాల సత్తిబాబు,పిట్ట అరుణ్, పైడిపాల సత్యనారాయణ, అడబాల సింగరయ్య, ఏలేటి పండు బాబు,కోలా ఏసుబాబు,కొత్తపల్లి సత్తిబాబు,నల్లాల నాగేశ్వరరావు,గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇసుకను ప్రభుత్వ నిర్ణయించిన ధర ప్రకారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 20 (ప్రజా పాలన ప్రతినిధి): జిల్లాలో ఇసుకను ప్రభుత్వ పనులకైనా మరీ ఏ ఇతర పలుకైనా పారదర్శకంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఉదయం అచ్చంపేట మండలం చింతపల్లి ,కోనూరు ఇసుక రీచులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దినపత్రికలలో వస్తున్న వార్త కథనాల ఆధారంగా నేడు ఇసుక రీచ్ లను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆరు జేపీ పాయింట్లు నుండి 32 స్టాక్ స్టాక్ పాయింట్లకు ఇసుకను తరలించడం జరుగుతున్నదని అక్కడి నుంచి అవసరమైన పాఠశాలలకు ఇసుకను అందించడం జరుగుతున్నదని తెలిపారు. అయితే ఇసుక తరలింపులో కొంత గ్యాపులు గుర్తించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా నేడు రిజిస్ట్రేషన్ లేని ఒక ట్రాక్టర్ ద్వారా ఇసుకను 100 నుండి 150 రూపాయలు అదనంగా చెల్లించి తీసుకు వెళ్లడం గుర్తించామన్నారు. ఈ సందర్భంగా ఇసుక రవాణా బిల్లులను పరిశీలించడం జరిగిందన్నారు. ఇసుక రీచ్ ల వద్ద ప్రభుత్వ నిబంధనల మేరకు టన్ను కు ఎంత చెల్లించాలి రవాణా చార్జీలు ఎంత వివరాలను పరిచయాల ధరల పట్టిక ద్వారా సూచించాలని తెలియజేయడం జరిగింది అన్నారు. ఇసుకపై ప్రజల అవగాహన కల్పించే విధంగా కార్య చరణ చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటుచేసి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా మరింత అవగాహన కల్పించేలా ప్రజల కు తెలిసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇసుకను తరలించేటప్పుడు స్టాక్ పాయింట్ల నుండి వాటర్ స్ప్రింక్ లింగ్ చేసి తద్వారా ఇసుక వెదజల్లకుండా ఉండేలా మరియు టార్పాలిన్ తో కప్పి ఉంచేలా చూడవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం సత్తెనపల్లి మండలం రెంటపల్లి విలేజి వద్ద భూముల రి సర్వే ప్రక్రియ లో భాగంగా హద్దురాళ్ల ఏర్పాటు ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా మండల రెవెన్యూ అధికారి కార్యాలయ నూతన భవన సదుపాయ పనులను పరిశీలించారు. తదుపరి భూములు రీ సర్వే పనుల తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగ శేఖర్, ఎస్సీబీ అధికారులు, ఎంపీడీవో, మండల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమం



నూజివీడు నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: జగన్ రెడ్డి పాలన తో పడుతున్న బాధలు నుంచి ప్రజలకు త్వరలో విముక్తి లభిస్తుంది అని నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు పట్టణంలోని 32 వ వార్డులో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సకలం చేస్తామని అన్న వస్తున్నాడు మంచి కాలం వస్తుందన్నారని ఏదీ ఆ మంచి కాలం వచ్చిందా అంటూ ముద్దరబోయిన వార్డువాసులను ప్రశ్నిస్తూ జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ముందుకు సాగారు ప్రత్యేక హోదా వస్తే రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ రెడ్డి మూడున్నర సంవత్సరాలలో ఏం చేశారన్నారు. జగన్ నోరు తెరిస్తే అంతా అబద్ధాలేనని ఎన్నికల సమయంలో ఆయన ఇచ్చిన హామీలు ప్రస్తుతం ఆయన చేస్తున్న పనులను పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. పన్నులు పెంచమని చెప్పిన జగన్ రెడ్డి ఆస్తి పన్ను పెంచాడని,కొత్తగా చెత్త పన్ను వేశాడని, ఆర్టీసీ చార్జీలు విద్యుత్ చార్జీలు ఇలా అనేకం పెంచారన్నారు. మధ్య నిషేధమని మద్యాన్ని రెట్టింపు చేశారని ఎక్కడకు వెళ్లిన నాటుసారా ఏరులై పారుతోంది అన్నారు. నూజివీడు పట్టణంలో కనీసం మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల విద్యుత్ లైట్లు కూడా వేయలేని పరిస్థితి మున్సిపాలిటీలో ఎదురవుతుందన్నారు. అందుకు కారణం మున్సిపల్ నిధులను జగన్ రెడ్డి తీసుకుపోవడమేనని ఈ పరిస్థితుల్లో ప్రజలకు అభివృద్ధి ఎలా అందుతుందన్నారు ప్రజా సమస్యలపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులు అసెంబ్లీలలో కనీసం మాట్లాడటం లేదని ఈ సందర్భంగా ముద్దరబోయిన విమర్శించారు ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహమేరా జీవితం- స్నేహమేరా శాశ్వతం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి , గండేపల్లి మండలం మల్లేపల్లి, స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ 1983 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు కార్తీక వన సమారాధన ఆదివారం మల్లేపల్లి లో దిడ్డి వీర వెంకట సత్యనారాయణ( పెద్ద శ్రీను) నతీమణి అలివేలు మంగతాయారు (అలివేలు) ల పామాయిల్ తోటలో ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి స్నేహితుల కార్తీక వన సమారాధన కార్యక్రమానికి హైదరాబాద్, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి పిఠాపురం, పత్తిపాడు, జగ్గంపేట, ఇంకా ఇతర గ్రామాల నుండి స్నేహితులు వచ్చి, ఎంతో ఆనందంగా ఆటపాటలతో డ్యాన్సులతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన కేశవరపు వెంకట శ్రీనివాసన్( కె.వి), విశాఖపట్నం నుండి వచ్చిన మల్లె మొగ్గలు జనార్ధన్, శర్మ లు మాట్లాడుతూ 1983 సంవత్సరంలో జగ్గంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునేవాళ్ళమని, మేము మొట్టమొదటిసారిగా 2019 ఫిబ్రవరి 24వ తేదీన కాకినాడ రాయల్ పార్కులో గెట్ టు గెదర్ పెట్టుకోవడం జరిగిందని, కరోనా మహమ్మారి వలన రెండు సంవత్సరాలు కలవలేకపోయామని, అనంతరం 2021 మార్చి 20వ తేదీన రెండవ గెట్ టుగెదర్ జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో పెట్టుకోవడం జరిగిందని, ఆ తర్వాత మల్లేపల్లిలో మా మిత్రుడు దిడ్డి పెద్ద శ్రీను దంపతులు ఏర్పాటుచేసిన కార్తీక వనసమారాధన లో మా స్నేహిలు అందరితోటి చేసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉ ందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## కాఫీ విల్లా కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు



నందిగామ నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి:నంది గామ – జగ్గయ్యపేట జాతీయ రహదారి మధ్యలో తో టచర్ల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాఫీ విల్లా కేఫ్ మరియు ఆహా ఫ్యామిలీ రెస్టారెంట్ ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు ప్రారంభించారుఅనంతరం నిర్వాహకులకు శుభా కాంక్షలు తెలిపారు , ఈ కార్యక్రమంలో స్థానిక వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రభుత్వ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: పట్ట ణం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భా గంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొని పోటీ పరీక్షల కోసం చదువుకునే విద్యార్థులకు 70 లేటెస్ట్ ఎడిషన్ పు స్తకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను అందజేశారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ విద్యార్థి ని,విద్యార్థులుగా మీరు నిత్యం గ్రంథాలయానికి వెళ్తూ విజ్ఞానం పెంచుకోవాలని,ఒక గ్రంథాలయం దగ్గరికి వ స్తే నమ్మకమైన మేధోభరితమైన సమాచారం పుస్తకా ల్లోనూ పత్రికల్లోనూ లభ్యం అవుతుందని, విజ్ఞానం పెంచుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆయన అ న్నా రు.నేటి యువతరం సెల్ ఫోన్లు,చెడు వ్యసనాలకు అ లవాటు పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటు న్నారని,బాబాసాహెబ్ అంబేద్కర్ గ్రంథాలయాలలో పుస్తకాలు చదివి ప్రపంచంలోనే గొప్ప మేధావిగా ప్ర సిద్ధి పొందాడని అలా అందరూ ఆయన అడుగుజా డల్లో చదువుకొని గొప్పవాళ్లు కావాలని అన్నారు.వి జ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదు అది చదువుకున్న వా రికి మాత్రమే సొంతమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కవి రచయిత ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వర రావు,కౌన్సిలర్ వట్టెం మనోహర్,బలుసుపాడు స ర్పం చ్ సూర్య ప్రకాష్, కాటేపల్లి రవి,తక్కెళ్ళపాడు సాయి, గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ,తదితర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామలింగాపురం ఎస్టీ కాలనీలో ఉన్న చిన్నపిల్లలకు కొత్త దుస్తులు పంపిణీ:అధ్యక్షులు మునిశేఖర్

శ్రీకాళహస్తి: యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం రామలింగాపురం ఎస్టీ కాలనీ లో ఉన్న పిల్లలకు దాక్షీస్ యూనిఫామ్ చెన్నై వారి సహాయంతో కొత్త బట్టలు పంపిణీ చేయడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ పిల్లలకు కొత్త బట్టలు సహాయం చేసిన దాక్షీస్ యూనిఫామ్ చెన్నై వారికి యువనేస్తం అసోసియేషన్ తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గుడిసెలో నివసిస్తున్న పెదవారిని దాతలు ఆదుకోవాలని కోరారు. దాతల సహాయంతో పేదవారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో అందుబాటులో ఉ ంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మహి ళ కన్వీనర్ మునెమ్మ,అరుణ,నాగమణి,వెంకటేష్,శ్రావణి పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా వాసవి మాతకు సారె



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి :తూర్పుగోదావరి జిల్లాగోకవరంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారీ కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంఘ సభ్యులు రకరకాల స్వీట్లు, పళ్ళు పల్లెలలో సర్ది అమ్మవారికి పూజల నిర్వహించి సమర్పించారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద నుండి జై వాసవి జై జై వాసవి అంటూ ఆర్యవైశ్య కళ్యాణ మండప వద్ద నుండి దేవి చౌక్ మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్తీక మాసంలో ఈ విధంగా పూజలు నిర్వహించడం వల్ల పసుపు కుంకుమలతో, సుఖ సంతోషాలతో అమ్మవారి దీవెనలు, ఆశీస్సులతో వర్ధిల్లుతామని తెలిపారు.

## "పల్నాడు కవి" గుండాల రాకేష్ కి అరుదైన గౌరవం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 20 . (ప్రజా పాలన ప్రతినిధి): జాతీయ సాంస్కృతిక ఉత్సవాలలో పల్నాడు జిల్లా నరసరావుపేటకి చెందిన గుండాల రాకేష్ కు అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం మరియు మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఘన సన్మానం జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కవులు పాల్గొన్న సమ్మేళనంలో గుండాల రాకేష్ బిరాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై కవితా గానం చేసి అతిథుల మన్ననలు పొందారు. గుండాల రాకేష్ సాహిత్య సేవలను పలువురు ప్రశంసించారు.ముఖ్య అతిథులు తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మి పార్వతి, రాష్ట్ర తెలుగు అధికార భాష సంఘం అధ్యక్షులు పి విజయబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ సామ్యూల్ జోనాథన్, గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, విజయవాడ నగరం మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. సాహిత్యాభివృద్ధికి, కళల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిరంతర సేవలను కొనియాడుతూ తనకు ఇంతటి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గుండాల రాకేష్ ను పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, పట్టణస్తులు సా అభినందించారు..

### మూడో రోజు జ్యోతుల నవీన్ పాదయాత్ర కు సంఘీభావం తెలియజేసిన జగ్గంపేట టిడిపి నాయకులు



గోకవరం ప్రజాపాల ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలంలో మూడోరోజు జననీరాజనాల మధ్య మహిళల మంగళహారతులతో జోరుగా హుషారుగా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక వేతనాలను ప్రజలకు వివరిస్తూ సాగుతున్న పాదయాత్రకు. సంఘీభావం తెలియజేసిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు,జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జేవియర్ గ్రూప్స్ అధినేత జీను మణిబాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, జగ్గంపేట మండల తెలుగు యువత అధ్యక్షులు వెలిశెట్టి శ్రీనివాసరావు, నియోజవర్గ బ్రాహ్మణ సంఘం నాయకులు వేములకొండ జోగారావు, కాకినాడ జిల్లా తెలుగు యువత కార్యదర్శి కుదపవాసు, జిల్లా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బోండా రాజేష్, కోడూరి రమేష్ మారిశెట్టి గంగ,మ ల్లిశాల సర్పంచ్ సర్వసిద్ధి లక్ష్మణరావు, పైడిపాల సూరిబాబు, పైడిపాల సత్తిబాబు తదితరులు పాదయాత్రలో పాల్గొని జ్యోతుల నవీన్ కి సంఘీభావం తెలియజేశారు.

### శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతంలో ఎమ్మెల్యే దంపతులు



పొన్నూరు నవంబర్ ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ సాక్షీ భవన్నారాయణ స్వామి దేవస్థానం ఆవరణంలో ఆదివారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య దంపతులు ప్రత్యేక శ్రీ సత్యనారాయణ వ్రతం పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది జంటలు (భార్యాభర్తలు) ఇరువురు సతీ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహించార.

## వైసిపి నాయకులు చర్చకు సిద్ధమా మేము సిద్ధం: కారంపూడి మండల టిడిపి నాయకులు



కారంపూడి..నవంబర్20...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు పంగులూరి అంజయ్య, గోళ్ళ సురేష్ యాదవ్, చప్పిడి రాము మాట్లాడుతూ అధికారంలో ఉన్న వైసిపి నాయకులు పదవులకు రాజీనామా చేసి మూడు రాజధానులు అనే అంశంపైచర్చకు రాండి . ఏకైక రాజధాని అమరావతి నినాదంతో మేమందరం చర్చకు వస్తాం, అలాగే రాష్ట్రలో అభివృద్ధి మీద మీరు చర్చికి రండి,రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు పైన మేం చర్చకు వస్తాం అంటూ టిడిపి నాయకులు సవాల్ చేశారు. చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన పథకాలను వాళ్లు అనుకూలంగా పేర్లు పెట్టుకొని కొత్త పథకాలు మేము తెచ్చామంటూ నవరత్నాలు అని పేరు పెట్టుకొని ప్రజలను మోసం చేస్తున్నారు అని. శనివారం వైసీపీ నాయకులు ఆర్ %డ% బి బంగ్లాలో ప్రెస్ మీట్ పెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులకు వైసీపీ ప్రభుత్వం లో ఎన్నో సంక్షేమ పథకాలు అందించాం అంటున్నారే కానీ, మనమందరం కలిసి ప్రభుత్వానికి పన్నుల రూపంలో కడితేనే మనకి వాటితోటి సంక్షేమ పథకాలు అందిస్తున్నారే కానీ, వాళ్ల జేబులో నుంచి స్వయంగా ఒక రూపాయి కూడా మనకు ఇవ్వట్లేదు అంటూ టిడిపి నాయకులు విమర్శించారు. అలాగే గతంలో కూడా టిడిపి ప్రభుత్వంలో మండల వైసీపీ నాయకులకు ఎన్నో సంక్షేమ పథకాలు వారికి కూడా గతంలో ఎన్నో పథకాలు అందిచ్చాము అంటూ తెలిపారు. వైసిపి నాయకులు వాళ్లకు పథకాలు అందిస్తున్న వీళ్లకు పథకాలు అందిస్తున్నాం అంటున్నారే కానీ, రాష్ట్రంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అంటూ టీడీపీ నాయకులు ప్రశ్నించారు.అలాగే ఒప్పిచర్ల గ్రామంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన పంగులూరి పుల్లయ్య అవినీతి చేశారు అంటూ ఆరోపణలు చేస్తున్నారే, వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మీ ప్రభుత్వం వచ్చిన 40 నెలలు కాలం లో మీరు చేసిన అభివృద్ధిని నిరూపించండి మా ప్రభుత్వంలో మేము చేసిన అభివృద్ధిని నిరూపిస్తాం అంటూ టిడిపి నాయకులు సవాల్ చేశారు.ఈ కార్యక్రమం కటికల బాలకృష్ణ తండా మస్తాన్ జానీ, తుపాకులు రత్తయ్య,మాదల శ్రీహరి , బొల్లినేని హరికృష్ణ,కిలారి పవన్, గమ్మిడి పూర్ణచంద్రరావు, బాలు నాయక్, ఆముదాలపల్లి కృష్ణ,నాగర్పు రామకృష్ణ, నాగర్ వల్లి,నాగేటి అన్నయ్య, తెలుగు యువత ఎలక్ట్రిషన్ జానీ బద్రి తదితరులు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవతరంపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షురాలుగా పోకూరి కవిత ఎన్నిక



గుంటూరు జిల్లా. మంగళగిరి .నవంబర్ 20 (ప్రజా పాలన ప్రతినిధి.): నవతరంపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షురాలుగా పార్టీ సీనియర్ నాయకురాలు పోకూరి కవిత ఎన్నికయ్యారు.2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతామని జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం అన్నారు.20.11.2022 ఆదివారం ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన నవతరంపార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రావుసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్రం పై పోరాడటంలో రాష్ట్రంలో ప్రధానరాజకీయ పార్టీలు విఫలం కావడంతో కొత్త ప్రత్యామ్నాయ కూటమిని ఏర్పాటు చేస్తామని అన్నారు. తెలుగుదేశం, వైస్సార్ కాంగ్రెస్ నేతలు జగన్మోహన్ రెడ్డి,చంద్రబాబు కేసుల భయంతో కేంద్రంలో బీజేపీ పై మెతక వైఖరిని అవలంభిస్తున్నారని,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బీజేపీ రూట్ మ్యాప్ కోసం ఎదురు చూస్తున్నారు అని ఇక రాష్ట్ర సమస్యలపై పోరాడే పరిస్థితిలో ఆపార్టీలు లేవని తెలిసిపోయింది అన్నారు.నవతరంపార్టీ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పుల్లా రవి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కుదర కుమారి ఎన్నికయ్యారని తెలిపారు. గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ రజాక్ ను నియమించారు.అమరావతి రాజధానిగా కొనసాగించాలని జరుగుతున్న ఉద్యమంలో పాల్గొనడం కోసం నవతరంపార్టీ నుండి టుమెన్ కమిటీ ని ఏర్పాటు చేశారు కమిటీ సభ్యులు గా ఎన్టీఆర్ కృష్ణా జిల్లా అధ్యక్షులు యనమండ్ర కృష్ణ కిషోర్ శర్మ,గుంటూరు జిల్లా అధ్యక్షులు వెల్లాల సాయి సుబ్రహ్మణ్యం రాజు ని నియమించారు.2024 రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్టానికి చెందిన 175 అసెంబ్లీ,25 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయాలని తీర్మానం చేశారు.ఈసందర్భంగా నూతన కమిటీ బాద్యులను రావుసుబ్రహ్మణ్యం అభినందించారు.

## యువతను మోసం చేసిన ప్రభుత్వం



కారంపూడి...నవంబర్20...ప్రజాపాలన... ప్రతినిధి :జగన్మోహన్ రెడ్డి పాలనలో యువతకు ఉపాధి ఉద్యోగాలు లేక కొంతమంది రాష్ట్రాలకు వలస వెళుతుంటే, మరి కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడున్నర ఏళ్ల నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేక కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు రాక యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలకు, కాపు కార్పొరేషన్ నిధులు లేకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం వాటిని నిరుపయోగంగా చేసింది అని వారు విమర్శించారు. టిడిపి హయాంలో చంద్రబాబు నాయుడు కార్పొరేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు నిరుద్యోగ యువతకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి కల్పించారు. కానీ జగన్ రెడ్డి పాలనలో కార్పొరేషన్ ద్వారా ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వకపోగా కార్పొరేషన్ నిధులు వేలకోట్లు దారి మళ్లించారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ ద్వారా యువతకు రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడంతోపాటు ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలి మరియు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలి అని వారు డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ ఆఫీస్ ఎదుట తెలుగు యువత ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమానికి తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల తెలుగు యువత అధ్యక్షుడు తుపాకులు రత్తయ్య, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మాదల శ్రీహరి, తెలుగు యువత నాయకులు,బత్తుల హరికృష్ణ, బొల్లినేని హరికృష్ణ, నాగూర్ వలి బత్తుల శీను,షేక్ జానీ బాషా ఎలక్ట్రిషన్ జానీ బద్రి తదితరులు పాల్గొన్నారు.

### బాపట్ల కాపు కార్తీక వన సమారాధన కార్యక్రమంలో కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ .ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్.20: వెంకటేశ్వర్లు.తూర్పు సత్రం స్థల దాత శ్రీ పేరం గరుడ చలం నాయుడు అశాయలను కొందరు హత్య చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని,కాపు సేవా సంఘం ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు.స్వయంగా తూర్పు సత్రం విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు..గతంలో తూర్పు సత్రం విషయంలో తాను కూడా తప్పు చేశానని,ఇంకా ఎవరు కూడా సత్రం స్థలాల విషయంలో తప్పు చేయకుండా కాపు సేవా సంఘం కృషి చేయాలని చెప్పారు.సత్రం భూములు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో ఉన్నపటికీ దాతల పేరుల పైన భూములు ఉన్నాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. చెన్నపట్నం నుండి మచిలీపట్నం వరకు వెళ్లే పాదాచారులు ఉండడానికి పేరం గరుడ చలం నాయుడు ఈ సత్రన్ని ఏర్పరిచారని, నివాసయోగత లేని పేద ప్రజలు కర్మకాండలు చేసుకోవడానికి ఉపయోగించాలని గరుడ చలం నాయుడు ప్రధాన ఉద్దేశం అన్నారు.తూర్పు సత్రం స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు కాపు సేవా సంఘం ముందుకు రావాలని,తను కూడా తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు.

## మహనీయులు గా మనల్ని తీర్చిదిద్దేవి గ్రంధాలయాలు



చీరాల, నవంబర్ 20, ప్రజా పాలన : ఉపాధ్యాయులు విద్యార్థుల పైన ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని, వారికి ప్రతిరోజు క్లాస్ రూమ్ లో విద్యార్థుల చేతనే పాటలు , సెమినార్స్ చెప్పించడం, గ్రూప్ డిస్కషన్ ఏర్పాటు చేసి, వారిలో దాగివున్న సిగ్గు ,బిడియం పూర్తిగా పోగొట్టి, విద్యార్థుల్లో మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించే విధంగా, చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ సరోజిని అన్నారు.ఈనెల 14 నుండీ 20 వరకు జరిగిన, 55 వ జాతీయ గ్రంధాలయాల వారోత్సవాలు ఆదివారం తో ముగిశాయి. ముగింపు సందర్భంగా, నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, చిన్నారులతో ఆమె పలు అంశాలపై విద్యార్థులతో చర్చించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా లైబ్రరీలో పిల్లలకు ప్రత్యేకంగా వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసే విధంగా పెయింటింగు బొమ్మలు గీయడం, పద్యాలు చెప్పడం, ఇంగ్లీష్ లో మాట్లాడించడం లాంటి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గ్రంధాలయాలు ఎప్పటికీ గొప్పవి గానే నిలుస్తాయని అనంతరం వారోత్సవాల లో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారుగ్రంధపాలకురాలు దండమూడి ధనమ్మ, అన్నంరాజు సుబ్బారావు, బోనిగల జైసన్ బాబు ,కౌన్సిలర్ సుబ్బయ్యన్యూరాలజిస్ట్ క్రీస్తు దాస్ ,రీజినల్ ఎంప్లాయిమెంట్ అధికారి రాయుడు రవికుమార్ ,బత్తుల బ్రహ్మారెడ్డి ,మునీరుల్లా ఖాన్ ,చుండూరి కృష్ణ మూర్తి జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్పవని భాను చంద్ర మూర్తి, సుబ్బరామయ్య పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో కొవ్వొత్తుల ర్యాలీ



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 20: గుడ్లవల్లేరు గ్రామం లో "ప్రపంచ సంస్మరణ నిరసన గా కొవ్వొత్తుల ర్యాలీ" ని నిర్వహించిన గుడ్లవల్లేరు ఎస్సై వి యోసేబు వారి సిబ్బంది కలసి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామసభలు వాహనదారులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు

## డెట్టాల్ యాంటీసెప్టిక్ క్రీమ్ స్లోగన్ తో హర్ ఘర్ కా ఫస్ట్ ఎయిడ్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : 18 డెట్టాల్ , భారతదేశంలో అత్యంతగా విశ్వసించబడే క్రిముల నుండి రక్షించే బ్రాండ్ , వివిధ రకాల స్వల్పమైన గాయాలు , కోతలు , గీరుకోవడం వలన కలిగే ఇన్ఫెక్షన్స్ ను నివారించే తమ మల్టీ – యూజ్ డెట్టాల్ యాంటీసెప్టిక్ క్రీమ్ ఆరంభంతో కొత్త శ్రేణిలోకి ప్రవేశించింది . డెట్టాల్ యాంటీసెప్టిక్ క్రీమ్ డెట్టాల్ పోర్ట్ ఫోలియోలో భారతదేశంవ్యాప్తంగా డ్రగ్ స్టోర్స్ మరియు ఫార్మసీలలో ప్రత్యేకంగా లభించే ఏకైక ఉత్పత్తి. కేవలం 56 % వినియోగదారులు మాత్రమే బ్రాండెడ్ ప్రథమ చికిత్సా ఉత్పత్తులలో ఏదైనా రకాన్ని మాత్రమే ఉపయోగిస్తారని నీల్సన్ వినియోగదారుల పరిశోధన సూచించింది , తక్కిన 44 % ప్రాథమికమైన గృహ చికిత్సలు ఉపయోగిస్తారు లేదా చాలా కొద్దిమంది డాక్టర్ ను సంప్రదించడానికి ప్రాధాన్యతనిచ్చి ఏదైనా రాయడానికి అంగీకరించరు . ఈ యాంటీ సెప్టిక్ క్రీమ్ ఆరంభంతో ఈ ఓటీసీ ఉత్పత్తికి ఉన్న ప్రశాంతతను కలిగించే సూత్రీకరణ ప్రభావవంతమైనది మరియు ఇన్ఫెక్షన్స్ ను నివారించడానికి వివిధ రకాల చిన్న కోతలు / గాయాలకు ప్రథమ చికిత్సను ఉపయోగించడం సులభం . ఉత్పత్తి ఆరంభోత్సవం పై వ్యాఖ్యానిస్తూ , డైరెన్ గాంధీ , రీజనల్ మార్కెటింగ్ డైరక్టర్ , దక్షిణ ఆసియా హెల్త్ %డ% న్యూట్రిషన్ , రికెట్ ఇలా అన్నారు , ' మార్కెట్ నాయకులుగా , భారతదేశపు వినియోగదారుల అవసరాలను తీర్చే ఉత్పత్తులతో ఇది లభిస్తోంది..

## అబ్దుల్ కలాం విజ్ఞాన్ గురు అవార్డు గ్రహీత రమేష్




పల్నాడుజిల్లా,దుర్గి ప్రజా పాలన ప్రతినిధి: అబ్దుల్ కలాం విజ్ఞాన్ 12వరాష్ట్ర స్థాయి గు రు అవార్డుకు దుర్గి మండలం ఓబులేశుని పల్లె గ్రామంలోని శ్రీ కోట సైదయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల సైన్స్ విభాగంలో ఫిజిక్స్ ఉపాధ్యాయు లుఆలేటి రమేష్ ఎం పికయ్యారు.ఆదివారం గుంటూరు లోని మాజేటి గురవయ్య స్కూల్ నందు ఈఅ వార్డు ను సుగుణ సైన్స్ అకాడమీ కార్యదర్శి పత్రి వేణుగోపాల్ చే తులమీదుగా అందుకు న్నారు.ఈఅవార్డును సిబిన్ గ్రూప్ ఆఫ్ స్కూ ల్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సుగుణ సైన్స్ అకాడమీ రమేష్ విజ్ఞాన శాస్త్ర రంగంలో విద్యార్థులను అగ్ర గా ములుగా తీర్చి దిద్దు తూ జిల్లాస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన లో విద్యార్థుల ను విజేతలు నిలుపు తూ రాష్ట్రపతి అవా ర్డును సైతం పొందెలా విద్యార్థుల ను తీర్చి దిద్దినందుకు ఈఅవా ర్డును ప్రదానం చేయ డం జరిగింది.అవార్డు గ్రహీత ఆలేటి రమేష్ ను దుర్గి మండలం లోని హైస్కూల్ ప్రధా నోపాధ్యాయులు,ఉపాధ్యాయ, ఉపాధ్యా యునిలు ,అభిమానులు అభినందించారు.

# సినిమాస్కోప్

## అంబరీష్ తనయుడితో కాంతార బ్యూటీ రొమాన్స్!



'కాంతార' అనే చిన్న సినిమా హిట్ తో పాన్ ఇండియాలో ఫేమస్ అయిపోయింది సప్తమి గౌడ. ఇందులో అమ్మడు రోల్ చిన్నదే అయినా హిట్ ముందు అన్ని చిన్నబోయాయి. రిషబ్ శెట్టితో పాటు చిన్న చిన్న పాత్రలు సైతం సినిమాలో హైలైట్ అయ్యాయి. నేచుర్ బ్యూటీ సప్తమీ గౌడ్ కూడా అలాగే హైలైట్ అయింది. అంతకు ముందు కొన్ని సినిమాలు చేసినా వేటితోనూ రాని గుర్తింపు చిన్న పాత్రతో దక్కించుకుంది. అటుపై సోషల్ మీడియాలో కొత్త ఫోటోలతో వైరల్ గామారడంతో బ్యూటీ మరింత పాపులర్ అయింది. హిట్ తో ఇతర భాషల్లోనూ అవకాశాలు వస్తున్నాయి. తెలుగు మీడియం బడ్జెట్ చిత్రాలు సైతం పిలిచి అవకాశం ఇచ్చే సన్నివేశం కనిపిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ 90కాలం నాటి ఓ ప్రేమ కథలోఒ నటిస్తోంది. ఇందులో ప్రముఖ నటుడు అంబీష్ తనయుడు అభిషేక్ హీరోగా నటిస్తున్నాడు. 'కాళీ' అనే టైటిల్ తో ఎస్ . కృష్ణ తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకి సంబంధించి కన్నడ మీడియా వార్తలు హాట్ టాపిక్ గా మారాయి. ఇందులో సప్తమి గౌడ్ హీరోతో ఘాటైన రొమాంటిక్ సన్నివేశాల్లో మెప్పించబోతుందిట. హీరోతో ఇంటిమేట్ సన్నివేశాలు రహస్య గదిలో చిత్రీకరిస్తున్నారుట. హీరో..హీరోయిన్ తోపాటు..దర్శకుడు..కెమెరా మ్యాన్ ఆధ్వర్యంలోనే ఈ సన్నివేశాలు షూట్ చేస్తున్నారుట. కథ డిమాండ్ మేరకే ఇలాంటి సన్నివేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా కన్నడ సినిమాల్లో రొమాంటిక్ సన్నివేశాలకు పెద్దగా ఆస్కారం ఉండదు.

## బయోపిక్ లో సూర్య సతీమణి!



సూర్య సతీమణి..నటి జ్యోతిక సెకెండ్ ఇన్నింగ్స్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. ఓ వైపు మంచి భర్తగా..బిడ్డలకు తల్లిగా సేవలందిస్తూనే... సెలక్టివ్ గా సినిమాలు చేస్తున్నారు. అలాగే సొంత నిర్మాణ సంస్థ పనుల్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. సూర్య వ్యక్తిగత సిబ్బందిని సైతం జ్యోతికనే మోనిటర్ చేస్తుంటారు. ఆరకంగా భర్తకు సేవలు చేసుకోవడంలో భాగంగా అదనపు బాధ్యతగా తీసుకున్నారు. రేర్ గా సూర్య నటించిన సినిమా ఈవెంట్లలో సైతం కనిపిస్తుంటారు. అయితే నటిగా కంబ్యాక్ అయిన తర్వాత ఆ తరహా కార్యక్రమాలకు రావడం తగ్గించారు. నేరుగా ఆమె నటిస్తోన్న సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తాజాగా జ్యోతిక కి ఓ బయోపిక్ లో నటించే ఛాన్స్ వచ్చింది. దివ్యాంగ పారిశ్రామిక వేత్త శ్రీకాంత్ బొల్ల జీవిత కథ ఆధారంగా ఓ చిత్రం తెరకక్కుతోంది. ఇందులో శ్రీకాంత్ పాత్రని బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు పోషిస్తున్నారు. %--%సాండ్ కీ అంక్%--% తర్వాత తుషార్ హిరానం దానీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ఓ కీలకమైన పాత్ర బాధ్యతలు జ్యోతికకి అప్పగించారు. ఆ పాత్ర కథని నడపిస్తుందని..తెరపై కనిపించినంత సేపు ఆసక్తికరంగా సాగుతుందని సమాచారం. వాస్తవానికి జ్యోతిక ముందుకు ఈ సినిమాకి సంబంధించి రెండు పాత్రలు వెళ్లాయట. రెండు పాత్రల నేరేషన్ తర్వాత ఓ పాత్రలో నటించడానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. అలాగే పారితోషికం విషయంలో జ్యోతిక పట్టు పట్టలేదుట. నిర్మాతలు ఆఫర్ చేసిన బడ్జెట్ లో సర్దుకుంటానని చెప్పారుట. అలాగే మరో పాత్రలో యువ నటి ఆల్యా ఎఫ్ని తీసుకున్నారు. ఈ పాత్ర కూడా సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని సమాచారం. ఈనెలాఖరుకల్లా సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. ముంబై..హైదరాబాద్తో పాటు దేశంలో పలు పట్టణాల్లోనే సినిమా షూటింగ్ జరగనుందిట. అవసరమైన సన్నివేశాల కోసం విదేశాలు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ బయోపిక్ కోసం ఓ సెక్షన్ ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇలాంటి స్ఫూర్తిదాయ కమైన చిత్రాలు మరిన్ని రావాలని ప్రేక్షకులు ఆశిస్తున్నారు.

## అప్పుడు మిస్సయిన హీరో ఇప్పుడిక్కడ తేలాడు



బాలీవుడ్ లో ఖాన్ ల త్రయానికి ఉన్న గుర్తింపు స్టామినా ఎప్పుడూ చర్చల్లో అంశం. అందులోను మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ కి ఉన్న రేంజు గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. దశాబ్దాల పాటు అగ్ర కథానాయకుడిగా నిర్మాతగా అమీర్ ఖాన్ తనకంటూ ఒక సామ్రాజ్యాన్ని విస్తరించాడు. అయితే ఈ సామ్రాజ్యంలో అతడి కుటుంబం నుంచి వారసుడు ఎవరున్నారు? అంటే ఇప్పుడు చెప్పుకోవడానికి ఎవరూ కనిపించనే లేదు. అమీర్ మొదటి భార్య కుమారుడు జునైద్ నటనలో కొనసాగుతున్నా కానీ తండ్రి స్థాయిని అందిపుచ్చుకోలేని ధైన్యం కనిపిస్తోంది. అతడు దర్శకత్వంపైనా మొగ్గు చూపుతున్నాడు. మరోవైపు మేనల్లుడు ఇమ్రాన్ ఖాన్ ని పెద్ద స్టార్ ని చేయాలని కంకణం కట్టుకున్న అమీర్ ఖాన్ తాను ఆశించినది చేయడంలో విఫలమయ్యారు. ఇమ్రాన్ హీరో అయితే అయ్యాడు కానీ అతడు కెరీర్ పరంగా రాణించలేదు. వరుస ఫ్లాపులతో అతడికి ఐడెంటిటీ కూడా మిస్ అయ్యింది. ఇంతలోనే అతడు భార్య నుంచి బ్రేకప్ వార్తలతో చర్చల్లో నిలిచాడు. తన చిన్ననాటి గాళ్ ఫ్రెండ్ అవంతికను పెళ్లాడిన ఇమ్రాన్ తనకు ఒక కుమార్తె పుట్టిన తర్వాత విడిపోయే పరిస్థితి రావడం అతడు జీర్ణించుకోలేకపోతున్నాడని ముంబై మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇమ్రాన్ రెండేళ్లుగా తన భార్య అవంతిక మాలిక్ కి దూరంగానే ఉంటున్నాడు. ఎనిమిదేళ్ల పాటు ప్రేమించుకుని పెళ్లాడిన జంట విడివిడిగా ఉ ండడంపై బాలీవుడ్ లో పెద్ద డిబేట్ నడిచింది. వ్యక్తిగత జీవితంలో చికాకులన్నీ ఇమ్రాన్ కెరీర్ పైనా తీవ్రంగానే ప్రభావం చూపించాయని అది అమీర్ ని ఎంతో కలతకు గురి చేసిందని బాలీవుడ్ మీడియా కోడై కూసింది. యువ జంట కలతలపై సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు షికారు చేశాయి. తొందర్లోనే ఈ జంట విడాకులు తీసుకోవడం గ్యారెంటీ! అని ముంబై మీడియా ప్రచారం చేసింది. ఈ ప్రచారం అమీర్- ఇమ్రాన్ అభిమానులందరికీ షాక్ నిచ్చింది. 2019 జూన్ నుండి విడివిడిగా నివసిస్తున్న ఈ జంట ఇవన్నీ పుకార్లు అని కానీ .. నిజాలు అని కానీ అస్సలు ధృవీకరించలేదు. తమపై సాగిన ప్రచారాన్ని ఖండించనూలేదు. అవంతిక కానీ.. ఇమ్రాన్ కానీ తమపై వచ్చిన రూమర్లపై ఇప్పటివరకు స్పందించనేలేదు. అవంతిక తల్లి వందన మాలిక్ ఇంతకుముందు ఒక వెబ్ సైట్ తో మాట్లాడుతున్నప్పుడు కుమార్తె విడాకులపై వస్తున్న పుకార్లను కొట్టిపారేశారు. ఎనిమిది సంవత్సరాలుగా డేటింగ్ చేసిన ఇమ్రాన్ ఖాన్ - అవంతిక మాలిక్ 2011లో వివాహం చేసుకున్నారు. వారి మొదటి సంతానం కుమార్తె ఇమారా 2014 లో జన్మించింది. ఇమ్రాన్ ఖాన్ కెరీర్ మ్యాటర్స్ చూస్తే.. జానే తు ... యా జానే నా- కిడ్నాప్- ఐ హేట్ లవ్ స్టోరీస్- దిల్లీ బెల్లీ- గోరి తేరే ప్యార్ వే చిత్రాల్లో నటించాడు. చివరిసారిగా 2015 కట్టి బట్టిలో నటించాడు. అయితే వ్యక్తిగత జీవితంలో డిస్ట్రబెన్సెస్ అతడి కెరీర్ ని ప్రభావితం చేశాయని టాక్ కొనసాగుతోంది. వ్యక్తిగత జీవిత కల్లోలంతో సినీ ప్రపంచానికి దూరమైన ఖాన్ మేనల్లుడు ఇన్నాళ్లికి అకేషనల్ గా ఓ ఈవెంట్లో ప్రత్యక్షమయ్యాడు. ఇమ్రాన్ ఖాన్ చాలా కాలంగా లైమ్ లైట్ లో లేకపోవడంతో కెమెరాల ముందు పోజులివ్వలేదు. కానీ ఈరోజు అమీర్ ఖాన్ కుమార్తె ఇరా ఖాన్ నిశ్చితార్థంలో అతడు ప్రత్యక్షమయ్యాడు.

## హాలీవుడ్ రాయల్ లుక్ లో జక్కన్న!



దర్శకదీరుడు రాజమౌళి బ్రాండ్ ఇమేజ్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా మెల్లగా వ్యాపిస్తుంది. మగధీర నుంచి ఆయన రేంజ్ ఇండియాలో మెల్లగా పెరిగింది. ఇక బాహుబలి సినిమాతో ప్రపంచం నలుమూలల ఆయన సినిమాలు ఇప్పుడు మరింత క్రేజ్ అందుకుంటున్నాయి. స్పెషల్ షోలు వేయించి మరి రాజమౌళిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు అయితే త్వరలోనే రాజమౌళి హాలీవుడ్ రెడ్ కార్పెట్ మీద నడిచిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఇక రీసెంట్ గా ఆయన లాస్ ఏంజిల్స్ లో జరిగిన 13వ వార్షిక గవర్నర్స్ అవార్డ్స్ ఈవెంట్లో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచారు. ఈ వేడుకకు అతికొద్ది మంది ఇండియన్ సినిమా సెలబ్రిటీలను మాత్రమే ఆహ్వానించగా అందులో రాజమౌళి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నల్ల సూట్ ధరించి కనిపించిన జక్కన్న హాలీవుడ్ జనాల దృష్టిని ఆకర్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు హాలీవుడ్ నటీనటులు కూడా హాజరయ్యారు. తరువాత ఈ స్టార్ డైరెక్టర్ కుమారుడు కార్తికేయ తన సోషల్ ప్రొఫైల్ లో బ్లాక్ సూట్లో రాయల్గా కనిపించిన ఫొటోలను కూడా పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఆ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక రాజమౌళి తన తదుపరి సినిమాను సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేయబోతున్న విషయం తెలిసిందే. ఆ సినిమా హాలీవుడ్ రేంజ్ లోనే ఉండబోతున్నట్లు క్లారిటీ వచ్చేసింది. ప్రస్తుతం కథ చర్చలు కొనసాగుతున్నాయని పూర్తిస్థాయి కథను సిద్ధం చేసేందుకు తన టీం తో కలిసే పని చేస్తున్నట్లు వివరణ ఇచ్చారు. దాదాపు మెయిన్ స్టోరీ లైక్ అయితే పూర్తయింది కానీ పూర్తిస్థాయిలో బౌండెడ్ స్క్రిప్ట్ సిద్ధం కావాల్సి ఉంది. ఇక ఆ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసి వచ్చే ఏడాది సమ్మర్లో ఈ సినిమాను లాంచ్ చేయాలని అనుకుంటున్నారు. ఇక ప్రస్తుతం మహేష్ బాబు తన 28వ సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరపైకి రాబోతున్న ఆ సినిమా 2023 సమ్మర్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## వీరమల్లు మొఘలుల కథా?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా క్రిష్ దర్శకత్వంలో భారీ వ్యయంతో 'హరిహర వీరమల్లు' తెరకెక్కుతోన్నసంగతి తెలిసిందే. సోషియా ఫాంటసీ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకపక్క పీకే రాజకీయ పర్యటనలు కొనసాగిస్తునే సినమా షూటింగ్ లోనూ జాయిన్ అవుతున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలోచిత్రీకరణ శర వేగంగా సాగుతోంది. శుక్రవారం పవన్ కళ్యాణ్ పై ఫైట్ మాస్టర్ విజయ్ ఆధ్వర్యంలో పోరాట సన్నివేశాలు చిత్రీకరించారు. పీకే డేట్లు ఇచ్చిన సమయంలో మాత్రం షూటిగ్ చకచకా కానిచ్చేస్తున్నారుట. ఆయన బిజీ షెడ్యూల్ ని దృష్టిలో పెట్టుకుని క్రిష్ పక్కా ప్లానింగ్ తో షూటింగ్ నిర్వహిస్తున్నారు. వేసవి టార్గెట్ గా సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నది మేకర్స్ ప్లాన్ గా తెలుస్తోంది. ఎట్టి పరిస్థుతుల్లో జనవరి కల్లా షూటింగ్ పూర్తిచేయాలని టీమ్ భావిస్తోందిట. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటి బయటకు వస్తుంది. ఇది మోఘల్ సామ్రాజ్యానికి సంబంధించిన కథ అని సమాచారం. ఆ చారిత్రక నేపథ్యంతో కూడిన ఓ భాగం కథని తీసుకుని సినిమాకు అనుగుణంగా డ్రెమటైజ్ చేసినట్లు సమాచారం. మెఘల సామ్రాజ్యంలో బలమైన రాజులుగా పాలించిన ఓ రాజు కథని తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ సామ్రాజ్యంలో చాలా మంది రాజులు పాలించారు. బాలీవుడ్ నటుడు బాబి డియోల్ ఔరంగ జేబు పాత్రలో నటిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆ బేస్ని ఆధారంగా చేసుకుంటే? ఔరంగ జేబు ముందు కాలం ముగింపు నుంచి అతని ప్రస్థానం ముగిసే వరకూ మూల కథని తీసుకునే అవకాశం ఉ ంది. అలా కాకుండా స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ లా డ్రెమటైజ్ చేస్తే కథ స్వరూపాన్ని అంచనా వేయడం కష్టం అవుతుంది. గతంలో క్రిష్ 'గౌతమీపుత్ర శాతకర్ణి' తెరకెక్కించిన సంగతి తెలిసిందే. అందులో కేవలం గౌతమీ పుత్ర విజయాల వరకూ తీసుకుని మూడు గంటల సినిమాని చూపించారు.

## సత్యదేవ్ కోసం జెనీఫర్ పిచినెటో వచ్చేసింది!




విభిన్నమైన సినిమాలతో వెర్సటైల్ హీరోగా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా విలన్గా తనదైన మార్కు సినిమాలతో ప్రేక్షకులని విశేషంగా ఆకట్టుకుంటూ కెరీర్ లో దూసుకుపోతున్న హీరో సత్యదేవ్. గాడ్సే తరువాత మూడు క్రేజీ సినిమాల్లో నటిస్తూ బిజీగా వున్నాడు. మిల్కీ బ్యూటీ తమన్నాతో గుర్తుందా సీతాకాలం స్టార్ డైరెక్టర్ కొరటాల శివ సమర్పణలో రూపొందుతున్న కృష్ణమ్మ ఫుల్ బాటిల్ లో నటిస్తున్నాడు. ఈ మూడు సినిమాలు త్వరలో రిలీజ్ కి రెడీ కాబోతున్నాయి. ఇదిలా వుంటే కన్నడ నటుడు పుష్పలో జాలిరెడ్డిగా నటించిన డాలీ ధనంజయతో కలిసి సత్యదేవ్ ఓ భారీ సినిమా చేస్తున్నాడు. ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ నం. 1 గా ఈ మూవీని రూపొందిస్తున్నారు. ఈ మూవీకి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. రీసెంట్ గా మొదలైన ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటోంది. హీరో సత్యదేవ్ డాలీ ధనంజయ లకు ఇది 26వ సినిమా. ఈ మూవీని బాల సుందరం దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. క్రిమినల్ యాక్షన్ క్రైమ్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇందులో సత్యదేవ్ డాలీ ధనంజయ హీరోలుగా నటిస్తున్నారు. ఈ ఇద్దరికి జోడీగా ఇద్దరు హీరోయిన్ లని ఫైనల్ చేశారు. అయితే ముందు తమిళ నటి ప్రియా భవానీ శంకర్ ని ఫైనల్ చేయగా.. తాజాగా మరో హీరోయిన్ ని ఎంపిక చేశారు. మరో హీరోయిన్ పాత్రలో జెనీఫర్ పిచినెటో ని ఎంపిక చేశారు. ఈ విషయాన్ని శనివారం చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ బ్రెజిల్ సుందరి ఇప్పటికే పలు తెలుగు వెబ్ సిరీస్ లలో నటించింది. తిరువీర్ తో కలిసి ఆహా ఓటీటీ కోసం సిన్ అనే పేరుతో రూపొందిన వెబ్ డ్రామాలో నటించింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com